తంతి: "Arulmart"
శ్రీ జోతి వెస్ట్ పేపర్ కంపెనీ,
బ్రాంచి: 15-6-513/5 బిగం బజార్ రోడ్
కమాల్ ఖాదేవిడి, హైదరాబాద్
పాత న్యూస్ పేపర్లు, ప్యాకింగ్ పేపరు,
చిత్తుకాగితములు నర్థకము చేయువారు
హెడ్ ఆఫీసు: 21, అన్నాపిళ్ళ వీధి, మద్రాసు-1.
ఇతర బ్రాంచీలు: దిండిగల్లు, తిరువంగ్రాం, బెంగుళూరు.

Regd. No. M 1118

సంపుటం 49 సంచిక 335

ఆంధ్రపత్రిక

UNDER DESODHARAKA K. NAGESWARA PAC

320867

సోమవారం 7-3-1960 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 నయాపైసలు

2 GOOD LIFCO BOOKS!

లిటిల్ లిఫ్‌కో డిక్షనరీ (ఇంగ్లీష్-ఇంగ్లీష్-తెలుగు)	లిఫ్‌కో, ఆంగ్ల స్వబోధిని (తెలుగులో)
• 628 పేజీలు	• 504 పేజీలు
• వెల రు. 3.50	• వెల రు. 3.00
• పోస్టుద్వారా రు. 4.65	• పోస్టుద్వారా రు. 4.00

LIFCO, Madras-17; Damodaram & Co., Appah Bldgs., Madras-1; Venkatrama & Co., Vijayawada & Branches; and Higginbothams, Rly. Stalls.

నాగార్జునసాగర్‌ను కేంద్రం తీసుకొనేట్లు చేయాలని ప్రయత్నం

రాష్ట్ర ప్రణాళికశాఖ మంత్రి వెల్లడి

దేశమంతటికీ అవసరమైన ఈ ప్రాజెక్టు విషయంలో వెనకాడరాదని అల్లూరి విజ్ఞప్తి

పసువేములవద్ద కుడికాల్వ సొరంగానికి శంకుస్థాపన

హైదరాబాదు, మార్చి 6: నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణభారం యావత్తు కేంద్రం భరించాలని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం తిరిగి భారత ప్రభుత్వాన్ని గట్టిగా కోరనున్నట్లు; ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి నిన్నరాత్రి నాగార్జునసాగరం కుడికాల్వపై పసువేముల సొరంగానికి జరిగిన ప్రారంభోత్సవ సభలో వెల్లడించారు.

ప్రారంభోత్సవం చేసిన శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు "యావత్తు భారతదేశానికి నాగార్జునసాగర్ ప్రాజెక్టు అన్నపూర్ణ వంటిది. ఆహారధాన్యాల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ఇదివరకే స్వయం సమృద్ధమై ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేసే స్థితిలో వుంది. కనుక దేశానికంతా ఉపయోగించే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన ద్రవ్యాన్ని కేంద్రం ఇవ్వడానికి ఎట్టి అభ్యంతరం వుండరాదు" అన్నారు.

ఈ పసువేములవద్ద కుడికాల్వ సొరంగానికి అధ్యక్షత వహించిన ప్రణాళికల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డిగారు, ఆంధ్రప్రదేశ్ ప్రతినిధులు జాతీయాభివృద్ధి మండలి సమావేశానికి వెళ్లినప్పుడు ఈ ప్రాజెక్టు నిర్మాణభారం యావత్తు కేంద్రమే భరించాలని తిరిగి కోరగలరని చెప్పారు. నాగార్జునసాగర్ పనిపూర్తి అయ్యేదాకా ఎట్టిలోటూ లేకుండా నిరంతరం పట్టుదలతో పనిచేయవలసి వుంటుందని వక్కాణించారు.

మంత్రి శ్రీ సత్యనారాయణరాజు తన ప్రారంభోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు:

"ఇలాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టుకు ఒకటో రెండు దశలు అని చెప్పకన్న ప్రాజెక్టు పూర్తి అయ్యేదాకా ఒకే దశ అని చెప్పాలి. క్యాపు కొటకొండు అవాలమై, దుర్భర దరిద్రంతో అల్లాడుతున్న కుటుంబాలు - తెలుగు మెట్ట ప్రాంతాలను ఈ ప్రాజెక్టు ద్వారా ఈ నాగార్జునసాగర్ జలాలు లభించడంతో బీడువారిన వున్న క్షేత్రాలు సస్యశ్యామలములై ఈ ప్రాంతమంతా పచ్చని చేలతో అందమైన ఫలవృక్షాలతో ఒక నందనవనముగా మారిపోగలదు.

ఈ కాల్వ పసువేముల రెండో సొరంగం కూడా త్వరలో మంజూరు కాగలదని ఆశిస్తున్నాను. డబ్బులేక పోవడం కారణంతో ఈ ప్రాజెక్టు పని ఏ కాడూ వుంటువడకూడదని, ఇందుకు సంబంధించిన ప్రభుత్వాలు, ప్రజలు, ఇంజనీర్లు, కంట్రాక్టర్లు ఈ మహాయజ్ఞ పూర్తిఅయ్యేదాకా విశ్రమించకుండా ఉత్సాహంతో, దీక్షతో కంకణం కట్టుకొని అనుకున్న ప్రకారం పూర్తిచేస్తారని ఆశిస్తున్నాను."

సొరంగం విశేషాలు

నాగార్జునసాగర్ కాల్వల ప్రధాన ఇంజనీరు శ్రీ జి. ఎ. నరసింహారావు గారు మంత్రులకు, సభికులకు స్వాగతం పలుకుతూ నాగార్జునసాగర్ వంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టును నిర్మిస్తున్నందుకు ఆంధ్రజాతి, భారతజాతి గర్వించాలంటూ ఇలా అన్నారు:

"ఈ ప్రాజెక్టు నిర్మాణంలో దుబారా కానీ, అసమర్థతగాని లేకుండా లిక్కువాటితో పని జరుగుతూ వుందని కేంద్రమంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ చెప్పినమాటలు ఉదాహరిస్తే చాలు. ఈ ప్రాజెక్టులో లంగరగోండతనం వున్నదని ఇంతవరకు ఒక్క ఆరోపణ రానున్న ఉత్తరంకూడా రాలేదంటే ఒక్కటే ఎంతో సమర్థవంతమైన విధంగా పని జరుగుతూ వుందో తెలుసుకో వచ్చు. కాల్వ పనిచేసే కార్మికులు సంవత్సరం ఇప్పుడు పనిమీద ఆసక్తి లేకుండా దీక్షతో ప్రవర్తిస్తున్నారు. ఈ ప్రాజెక్టు 1964-65 నాటికి పూర్తి కావాలంటే భగీరథయత్నం చేయాలి.

"ప్రాజెక్టు ప్రణాళిక భగంలో అక్షరమనతప్పు, పని సొరంగాన్ని అవసరం లేదని మన ఇంజనీరు 50 లక్షల రూపాయలు పొదుపు చేశాడు.

ఈ పసులేముల సొరంగం పొడవు 4185 అడుగులు. వ్యాసం 27 అడుగులు దీనిపని రెండు, రెండున్నర సంవత్సరాలలో పూర్తవుతుంది.

కాల్వ పొడవు 27వ మైళ్ళు. దానివల్ల 20 లక్షల ఎకరాలకు నీరు అందుతుంది. ఈ సొరంగం పని యుద్ధప్రాతిపదికగా రూపాయలు అవుతుంది. ఇంతి తక్కువ వ్యయంతో ఎక్కడా పనిజరగడం లేదు. ప్రపంచ ఇంజనీరింగ్ పని చేసే వారిని ఈ పని నిర్వహణలో కూడా కొత్త రికార్డు సృష్టించనుని కోరుతున్నాను.

రెండవ సొరంగంపనికూడా ఇప్పుడే ప్రారంభిస్తే మనకు అన్నివిధాలా వ్యయం తగ్గుతుంది. ఈ పని కూడా సులువు కాగలదు.

మంత్రి ప్రసంగం

సొరంగం తవ్వేపనికి ప్రారంభోత్సవం చేస్తూ మంత్రి శ్రీ సత్యనారాయణరాజు ఇట్లా అన్నారు: ఇక్కడ పాదాదాపు రెండుమంది కార్మికులు ఎండనక వాననక, కొండలు పిండికొట్టి, కండలు కరిగించి చెమటోడుస్తూ దేశభక్తి కిష్టపూరితులై కొనసాగిస్తున్న ఈ మహా యజ్ఞాన్ని చూస్తుంటే నభూతో పులకరించనివి మనుషులు ఎవరుంటారు? పూర్వం ఒక బ్రహ్మాండమైన నిర్మాణము ఏర్పడవుంటే అది దేవతలుచేసిన నిర్మాణము అని చెబుతూఉండేవారు. నిజంగా ఈ బ్రహ్మాండమైన, అద్వితీయమైన నాగార్జునసాగర్ నిర్మాణాన్ని చూస్తుంటే దేవతలే మానవరూపంలో దేశభక్తియుతులయి ఈ కార్యాన్ని నిర్వర్తిస్తున్నారా అనిపిస్తోంది. ఇక్కడ ప్రధాన ఇంజనీర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, కార్మికులు అచంచలమైన దీక్షతో పనిచేస్తూ ఆంధ్ర దేశ

(3 వ పేజీ చూడుడు)

సంతాన నిరోధ శాసనం

కుటుంబ నియంత్రణ సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, మార్చి 6: లోకసంతతి పెరుగుదల కార్యక్రమానికి సహకారంగా అవసరమైతే తగు శాసనాన్ని ప్రవేశపెట్టాలని, తృతీయ ప్రణాళిక తాలూకు కుటుంబ నియంత్రణ సంఘం, భారత ప్రభుత్వానికి సూచించింది.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాన్ని సమీక్షించి, తృతీయ ప్రణాళికలో చేర్చటానికి కొన్ని ప్రతిపాదనలు చేసేనిమిత్తం, శ్రీమతి రామారావు అధ్యక్షతన కేంద్ర ఆరోగ్యశాఖ ఒక సంఘాన్ని నియమించిఉంది.

ప్రస్తుతం దేశంలో ఇదివరకంగా ఉండేపద్ధతులలో వచ్చే 30 ఏళ్లలో భారతదేశం జనాభా దాదాపు రెట్టింపు వుతుందనీ, కాబట్టి సంతాన నిరోధక కార్యక్రమానికి తృతీయ ప్రణాళికలో ప్రధానస్థానం ఇవ్వాలని ఈ సంఘం సూచించింది. 1966 నాటికి ప్రస్తుత జననాలను నూటికి 50 వంతులు తగ్గించటానికి ప్రభుత్వం పూనుకోవలసి వుంటుందని ఈ సంఘం సమర్పించిన నివేదిక పేర్కొన్నది.

మూడవ కొన్ను తిరువాతి తిల్లి దండ్రులకు జననమరణం విధించాలన్న నూతన వ్యాఖ్యానస్మృతింగాని, కనిష్ఠ పాత్ర్యం కోదనీ కోదని ఈ సంఘం తెలియజేసింది. చిన్నచిన్న కుటుంబాలను ప్రోత్సహించటం న్యాయసమ్మతంగా ఉంటుందంటూ ఆయా పాలకొకపారి కుటుంబ నియంత్రణ వైద్యశాలకు వెళ్లి తల్లికి బోనస్ ఇవ్వటం ఉచితంగా ఉంటుందని ఈ సంఘం వ్యక్తంచేసింది.

మేనార్టీ పిల్లని బాలికలలో ముఖ్యంగా బలాత్కారం ఫలితంగా గర్భధారణ అయినప్పుడు గర్భస్రావాన్ని చట్టరీత్యా అనుమతించాలని కూడా శ్రీమతి రామారావు సంఘం పేర్కొన్నది.

తృతీయ ప్రణాళికలో కుటుంబ నియంత్రణకు 100 కోట్లు కేటాయించాలన్నారు.

ఇండోనేషియా పార్లమెంటు బర్తరఫ్

ఐకమత్యానికి భంగకరంగా ప్రవర్తిస్తున్న ఫలితం: సుకర్నో ప్రకటన

జకార్తా, మార్చి 6: అధ్యక్షుడు సుకర్నో ఇండోనేషియా పార్లమెంటు 'బర్తరఫ్' చేశారు. మళ్ళీ త్వరలో పార్లమెంటు పునర్వ్యవస్థీకరించబడుతుందని ప్రకటించారు.

నిన్న జోగోర్లో జరిగిన మంత్రివర్గ సమావేశానంతరం అధ్యక్షులు తన నిర్ణయం చేశారు.

అధ్యక్షులు ఉత్తరువులో ఈ విధంగా అన్నారు: 1945 లో తీయగా చేసుకొన్న రాజ్యాంగానికి, పరిమితి ప్రధానాన్యాయ భావాలకు, 1959 ఆగస్టు 17వ అధ్యక్షులు ప్రకటించిన ఆదేశాలు ఆశయం ప్రజలకు తగు అనుకూలంగా ప్రభుత్వమూ పార్లమెంటూ అనేవి వ్యవస్థీకరించబడి ప్రస్తుత పార్లమెంటులో తీర్చబడినవి. పార్లమెంటు యొక్క ప్రస్తుత వ్యవస్థ విధానమీ ఇండోనేషియాలకొరగదు. దేశంలో, ప్రజలలో, ప్రభుత్వంలో వక్రతలు ధైర్యకారిగానూ, న్యాయసమంజసత, మనస్పర్థ ఎదురవకుండానికి ప్రతిబంధకంగానూ ఉన్నదే కనుక పార్లమెంటు ఇక ఎంతమాత్రం ప్రజలకు ఉపయోగపడదు.

ఇందుచేత ప్రస్తుత పార్లమెంటు పత్యేల పత్యేత్వలనూ, కర్తవ్యాలనూ తొలగించటానికీ, వీలైనంత త్వరలో గుర్తించి రోదు ప్రభుత్వం చేయడానికి కొన్ని వేల మంది పనిచేస్తున్నారు.

పార్లమెంటును పునర్వ్యవస్థీకరించటానికి అధ్యక్షులు నిర్ణయించారు.

అధ్యక్షులు పార్లమెంటు సభాపతి శ్రీ సోనోతో ఒక ఉత్తరం వ్రాసి, ప్రధానమంత్రి డాక్టర్ జువాండా, ఉపప్రధానమంత్రి డా॥ సోహారతో సమీక్షించి, కేబినెట్ మంత్రి సిస్వోధనాన్ని కొనసాగించి ఆయన జనవరి అబ్దుల్ హారిస్ నాసుతనేలను అవుతరం అనుసరించటానికి పంపారు. అంగీకారమివ్వగా ఆ తేలిక, ఆ సంగతిని సభ్యులందరికీ తెలియ చేయాలనిందిగా సభాపతిని కోరారు.

అధినేతల సమావేశం

అధినేతల సమావేశం గురించి శ్రీ కృష్ణమేనన్ ఇట్లా అన్నారు. పారిస్‌లో జరగబోయే ప్రాథమిక రాజ్యాధినేత సమావేశం "అనుకూలమైన వాతావరణంలో" జరిగేటట్లు చేయటానికి సోవియట్ యూనియన్ కాయకష్టపడుతోంది.

'భారతదేశంలో గడిపిన రోజులు మరువలేను'

నెహ్రూతో సంభాషణలపై మాస్కోలో క్రుశ్చేవ్ ప్రకటన

మాస్కో, మార్చి 5: భారతదేశంలో ప్రధాని శ్రీ నెహ్రూతో తాము ముఖ్యమైన, స్నేహపూర్వక సంభాషణలు జరిపామనీ, వీటివల్ల ఉభయదేశాలమధ్య స్నేహానురాగాలు పెంపొందగలవనీ సోవియట్ ప్రధాని శ్రీ క్రుశ్చేవ్ ఇవ్వాళ ఇక్కడ అన్నారు.

శ్రీ క్రుశ్చేవ్ భారతదేశం, బర్మా, ఇండోనేషియా ఆసియా పర్యటన నుంచి నేడే తిరిగివచ్చారు. వచ్చినతరువాత కొద్ది సేపటిలో కెలినిన్ స్టేడియంలో ఏర్పాటయిన బహిరంగసభలో ఉపన్యసించారు. ఈ సభ, ప్రపంచమూ కెలివిజన్, రేడియో ద్వారా వీక్షించటికి ప్రసారం చేయబడినవి.

శ్రీ క్రుశ్చేవ్ ఇలా అన్నారు: భారతదేశంలో కొద్దిరోజులే గడిపాను. అయినా ప్రతిరోజూ ప్రయోజనకరంగా గడిచింది. ఆ రోజులు కేవలమగుచేసేను. ప్రధాని శ్రీ నెహ్రూతో ముఖ్యమైన, స్నేహపూర్వక సంభాషణలు జరిపాను. అది చిరకాల మిత్రుల సమాగమం. వారు చేసిన స్వాగతి సత్కారాలకూ, చూపిన ఆదరాభిమానాలకు నేనెంతో కృతజ్ఞుడ్ని. మా యిరుపక్షాల సంభాషణలవల్ల భారత సోవియట్ యూనియన్ మధ్య స్నేహానురాగాలు పెంపొందగలవు.

సూరత్ గడి అనే చోట మన యంత్రతంత్రాలు, పాంకేతిక ప్రవీణుల సహాయ సహకారాలన్ ఎడారిని సస్యశ్యామల క్షేత్రంగా మార్చుతున్నారు. ఇది వరకు నీటిపారుదల పనిచేసిన వారికగు ఆ క్షేత్రానికి డైరెక్టరుగా వుంటున్నారు. ఇది ప్రత్యేకించి చెప్పుకోదగిన విషయం. మన దేశంలో కూడా సేవాపరులు ఇటువంటి పనులు చేయాలని నా కోరిక. అటువంటి వ్యవసాయ క్షేత్రములను ఇంకా చాలా వాటిని నేనొక్కుతాలని శ్రీ నెహ్రూ కలకతాలో నాతో అన్నారు.

ఖిలాయ్ అనే చోట మనం భారతీయులకు ఒక పెద్ద ఉక్కు ఫాక్టరీ కట్టి ఇస్తున్నాము. ఆ ప్రదేశం ఇదివరకు ఒక కుగ్రామం. ఇప్పుడు మహాపట్నంగా మారిపోయింది. భారతదేశానికి ఉక్కు పరిశ్రమకు జనిస్థానం అయింది. భారీ పరిశ్రమలు లేనిదే దేన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయగలిగటం సాధ్యం కాదన్న సోవియట్ ప్రజలకు స్వానుభవంవల్ల తెలిసినదే. మనం అవన్నీ సాధించాం. మన శాస్త్రజ్ఞులు సృష్టించినవి చంద్రగోళానికికూడా చేరాయి. ఆ ఖిలాయ్‌లో సోవియట్ రష్యాకూ, భారతదేశానికీ చెందిన సాంకేతిక ప్రవీణులూ, కార్మికులూ బుజాలుకలిపి పనిచేయటం మాకే చాలా సంతోషం కలిగింది. 'హిందీ-రూసీ భాయ్ భాయ్' అనే నినాదం దైనందినం గానాలు అవుతోంది.

అంతర్జాతీయ సంబంధాలలో ఒక విధమైన నిలకడలేని పరిస్థితి ఏర్పడేటట్లు చేయటానికి ఇతర దేశాలతో కలిసి సాధ్యమైనదానికి ప్రయత్నించేందుకు పిన్న పక్షే రష్యా పనూ పేరింలో పాల్గొనబోతోంది. మీకతా వారికి కూడా ఈ ఉద్దేశమే ఉంటే ఆ పనూ పేరింగ తిప్పకపోవచ్చు. ఇప్పుడు వున్న పరిస్థితి ఈ సమయంలోకి కొత్త చిక్కులు తీసుకురాకుండా వుండటమే. మన్నన పాదాలు అందరికీ తెలిసినవే. పాశ్చాత్య రాజ్యాలు కూడా కొత్త చిక్కులు ఎమీ కలిగించకుండా పనూ పేరం సమాంకోవటానికి తొందరపడుతున్నాయని అనిపిస్తోంది.

ఫక్తూనిస్తాన్

రష్యా మద్దతు

మాస్కో, మార్చి 5: పఠాన్ సరిహద్దు ప్రజలను గురించి సదాఫ్—పాకిస్తాన్ సమస్య ఐక్యరాజ్యసమితి నియమావళిలోని స్వయం నిర్ణయ సూత్రం ప్రకారం పరిష్కారం కావాలని, కాబూల్‌లో శ్రీ క్రుశ్చేవ్, అఫన్ నాయకుల చర్చల అనంతరం జారీచేయబడిన ప్రకటన పేర్కొన్నట్లు టాస్ ప్రకటించింది.

పుష్టూ మాట్లాడే ప్రజలతో ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుచేయాలన్న ఆఫ్ఘనిస్తాన్ కోరిక పై గత 12 సంవత్సరాలుగా ఆఫ్ఘనిస్తాన్. పాకిస్తాన్‌ల సంబంధాలు చెడిపోతున్నాయి. ఈ రాష్ట్రీకరణకు ఏర్పడితే ఈ ఉద్రిక్తతలను ఇప్పుడువిజ్ఞప్తిస్తున్న ద్యుర్రాండ్ రేఖనుంచి పాకిస్తాన్ సరిహద్దు ఇంకా వెనకకుపోతుంది.

పఠాన్ భవిష్యత్తును గురించి సోవియట్, అఫన్ నాయకులు పరస్పరంతమ తమ అభిప్రాయాలను వ్యక్తంచేసినట్లు ఈ ప్రకటన వెల్లడిచేసింది. "ఏమితి నియమావళి మనసరించి, స్వయంనిర్ణయ సూత్రాలన్నీ అమలు రచటం ద్వారా, ఈ సమస్యను పరిష్కరించి, ప్రాంతపు తిగ్గించటం సబబుగా ఉంటుందని వీరు ఉభయులూ అంగీకరించారు.

పెనిక వర్గాలలో పాల్గొనకుండా తటస్థధోరణానికి ఆఫ్ఘనిస్తాన్ అంటిపెట్టుకొనివుంది. ప్రపంచ ఉద్రిక్తతనుతగ్గించటానికి ఎంతో దోహదం కల్పిస్తున్న ఈ విధానం సోవియట్ ప్రజల ప్రశంసను అమితంగా చూరగొన్నదని ఈ ప్రకటనలో ఉంది.

లండన్‌లో ఈమూబ్ నెహ్రూల సమావేశం

కరాచి, మార్చి 6: కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి లండన్ వెళ్ళినప్పుడు భారత ప్రధాని శ్రీ నెహ్రూ, పాకిస్తాన్ అధ్యక్షుడు ఫీల్డ్ మార్షల్ ఆయూబ్ అక్కడ విడిగా కలుసుకొని ఉభయ దేశాల మధ్య ఇంకా మిగిలి ఉన్న సమస్యలను చర్చించడం శ్రేయస్కరమని, విదేశాంగ శాఖకు సన్నిహితమైన వర్గాలద్వారా తెలియవచ్చింది.

పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఏప్రిల్ 29 న ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ అమెరికా పర్యటనకు బయలుదేరతారు. వీరు లండన్ చేరేనరికి కామన్వెల్తు ప్రధానుల సమావేశానికి ఇంకా రెండు రోజులు వ్యవధి ఉంటుందనీ ఆ వ్యవధిలో ఉభయుల సమావేశమై తమ రెండు దేశాల మధ్య ఉన్న సమస్యలను చర్చించడానికి వీలవుతుందనీ ఈ వర్గాలవారు అంటున్నారు.

మందసా అగ్నిప్రమాద బాధితులకు రు 5 వేలు

ప్రధాన మంత్రి విరాళం

హైదరాబాదు, మార్చి 6: శ్రీకాకుళంజిల్లా మందసా గ్రామంలో ఆ క్షిపాస్తులకోల్పోయినవారి పోయారాం ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూగారు 5 వేలు విరాళం ప్రకటించారు.

శాసనసభ్యులు శ్రీ గౌతు లచ్చన్న కేసిన విజ్ఞప్తికి ప్రధాన మంత్రి కార్యాలయంనుంచి ఈ సందర్భంలో ఒక ఉత్తరం వచ్చింది.

ఈ ప్రమాదంలో సలుగురు స్త్రీలు దుర్మరణంపాలైన విషయం, 1000 ఇళ్లు దగ్ధమైన విషయం. "ఆంధ్ర రాష్ట్రంలో పాకనులకు నిరితి చేసి, కుటీర పరిశ్రమలు విలువకు ఆ పని కూడా నష్టపడ్డది. బాధితులకు అధికారి. అనధికార సంస్థలు సహాయం చేస్తున్నాయి.

హైస్కూళ్లలో బాలబాలికల సహవిద్యకు క్రమేపీ స్వస్తి

ప్రభుత్వానికి విచారణసంఘం సిఫార్సు

హైదరాబాద్, మార్చి 5: స్కూల్ ఫైనల్ పరీక్షలలో ఆంధ్ర ప్రాంతంలో తక్కువమందే ఉత్తీర్ణులు కావడానికి గల కారణాలను విచారించేందుకై ప్రభుత్వం నియమించిన సంఘం 30 సిఫారసులుకల నివేదికను సమర్పించింది. హైస్కూలు దశలో సహవిద్యను ప్రోత్సహించిందని, కాగా ఆ పద్ధతిని వీలైనంతవరకు తొలగించడానికి ప్రయత్నించవలెనని ఈ సంఘం ముఖ్యంగా సూచించింది.

రాష్ట్రవిద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు ఈ నివేదికను నేడు శాసనమండలిలో సభ్యులకు అందజేశారు.

అడపిల్లలకు విడిగా పాఠశాలలు వున్నచోట బాలురు పాఠశాలలో బాలికలను చేర్చుకోవడం పూర్తిగా నిషేధించాలని, సహవిద్య మరీతీవ్రమయితే స్వామైనంత వరకు బాలికలను విడిసెనలు ఏర్పాటు చెయ్యవలెనని కూడా విచారణ సంఘం సిఫారసు చేసింది.

ఇంకా కొంత ముఖ్యమైనవి ఇవి:

ఇంటి ఫారములో ఒక క్లాసు లేదా పెక్షన్‌లో విద్యార్థుల సంఖ్య 35 కు, పెద్దఫారములో 40 కి మించరాదు.

ప్రతిసంవత్సరం మే 15 లోగా ఎస్. ఎస్. ఎల్. సి పాఠ్యపుస్తకాలు అందేటట్లు చెయ్యాలి.

గ్రంథాలయోద్యమం బాగా నిర్వహించి విద్యార్థులలో గ్రంథ పఠనాసక్తి పెంపొందించాలి.

అనంతపురం జిల్లాలో అనావృష్టి కారకులెవరు

హైదరాబాదు మార్చి 6: అనంతపురం జిల్లాలో అనావృష్టికి కారకులు ఎవరూ? కాంగ్రెస్ అధిపతి శ్రీ సంజీవరెడ్డిగారా? కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పి.సుబ్బరాయన్ సదాశివన్ గారా? అన్న మీ మాంపనిమ్మ శాసన పరిత్తు సమావేశంలో వచ్చింది.

నాలుగేళ్ల జలపాటు శాసన పరిత్తులో బడ్జెట్ పై జరిగిన సాధారణ చర్చకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అనంతపురం జిల్లాలో అనావృష్టి విషయం ప్రస్తావించి "బహుశా ఇందుకు కారణం శ్రీ సదాశివన్ (కమ్యూనిస్టు నాయకుడు) అక్కడ ఉండటం కావచ్చు" అని సమర్థించారు.

వెంటనే శ్రీ సదాశివన్ లేచి "శ్రీ పంజీవరెడ్డి (కాంగ్రెస్ అధ్యక్షులు) కూడా అక్కడ ఉన్నారు" అని గుర్తు చేశారు. ఆర్థికమంత్రి 'బహుశా మీ రిద్దరూ కారణం కావచ్చు.' (నవ్వు)

ఓడలో ప్రేలుడు: 60 మంది మృతి

హవానా రేవులో దుర్ఘటన

హవానా మార్చి 6. గత శుక్రవారంనాడు ఇక్కడి రేవులో ఉన్న 'లా కాబే' అనే ఫ్రెంచి పరుగు రవాణా నౌకలో ప్రేలుడు సంభవించి 60 మందికి పైగా మరణించారు. 100 మందికి పైగా గాయపడ్డారు.

ఈ నౌకలో ఆయుధాలు ఉన్నాయి. క్యూబా విప్లవ సైన్యంకోసం వీటిని తీసుకొని వెడుతుండగా ప్రమాదం సంభవించింది.

ప్రమాదం ఎందుకు సంభవించిందో తెలియలేదు.

భాయీ సాబ్

"ఈ తోపుడుబండి తొంభై రూపాయలా? అక్కర్లేదు. మాఅబ్బాయి కొంచెం పెద్దవాడయ్యాడు. ఇదే ధరకు సెకండ్‌హాండ్ మోటారుకా రుంటే పట్టుకురా."

అగాదీర్ భూకంపానికి ఫ్రెంచి అణ్వస్త్ర పరీక్ష కారణమా?

న్యూగినీ, ఆలీరియాలలో కూడా భూకంపాలు సంభవించినట్లు వార్తలు

లండన్, మార్చి 5: దక్షిణ మొరాక్కోలోని అగాదీర్ భూకంపానికి, ఇటీవల సహారాలో జరిగిన ఫ్రెంచి అణ్వస్త్రపరీక్షతో రహస్య సంబంధం కలదేమో నని విచారణ చేస్తోంది. కొంటే అణ్వస్త్రదాడి ప్రభావంతో సంభవించిన విషయాలేవైనా సంబంధం ఉండి ఉండవచ్చు అని తెలుసుకునే నిమిత్తం బ్రిటిష్ రక్షణ యంత్రాంగ కార్యాలయం, పారక్షణ నిపుణులను కొంతమందిని అగాదీర్ పంపించింది.

అణ్వస్త్రదాడి ప్రభావంతో నగరం యొక్క నిస్సహాయతను వెల్లడిస్తూ, లండన్ కాంటీ కాన్సిల్ తాలూకు ఒక సంఘం పంపిన నివేదికను కాన్సిల్ నిన్న విడుదల చేసింది. కాంటీ మున్సిపాలిటీలోనుకు ఒక్క బాంబు పేలేటట్లయితే లండన్ కాంటీలో చాలాభాగం సర్వనాశనం అవుతుందని ఈ నివేదిక వెల్లడించింది. అంతేగాక గ్రేటర్ లండన్ ప్రాంతంలోని చాలా భాగం తీవ్ర నష్టానికి గురి అవుతుందనీ, మటూ బందమైళ్ళమేర రేడియోధార్మిక రజం విస్తరిస్తుందనీ గూడా ఈ నివేదికలో ఉంది.

ఈ ప్రమాదం దృష్ట్యా పౌర రక్షణ పథకాన్ని పునఃపరిశీలించవలసినదిగా

(3 వ పేజీ చూడుడు)

బెర్నాల్ తెలియజేశారు.

బ్రిటిష్ రక్షణ శాఖ నిపుణుల దర్యాప్తు

అగాదీర్ భూకంపంనుంచి, అణ్వస్త్రదండయాత్రకు సంబంధించిన విషయాలేవైనా నాటాహిర్లతంఅవుతాయేమో తెలుసుకునే నిమిత్తం బ్రిటిష్ రక్షణ యంత్రాంగ కార్యాలయం, పారక్షణ నిపుణులను కొంతమందిని అగాదీర్ పంపించింది.

"అగాదీర్ లో సంభవించినంతటి ప్రచండమైన భూకంపానికి వెయ్యి టన్నుల బాంబులబలం కావలసిఉంటుంది. యుగ యుగాలుగా భూగర్భంలో ఘనీభవించుకొనిపోయిన కణపుముద్దయాన్ని విడుదలచేయటం ద్వారా భూకంపాన్ని ఉద్భవింపజేయగల అవకాశం ఏదైనా ఉన్నదేమో ఇంతవరకు ఎవరూ సూచించి ఉండలేదు. కాబట్టి ఈ భూకంపాన్ని పరోక్షంగా అణ్వస్త్ర ప్రేలుడుతో ముడిపెట్టడం సాధ్యం కాని విషయం. అయితే ఇప్పుడీ భూకంపం సంభవించటంలో, అణుబాంబు ప్రసక్తి లేదనటానికిగూడా వీల్లేదు.

"అణ్వస్త్ర ప్రయోగాలు భూకంపానికి కారణం కాకుండా ఉండాలంటే అసలు అణ్వస్త్రప్రయోగాలే లేకుండా ఉండటం మంచిపద్ధతి" అని ఆచార్య

మీరు చదవ దగ్గవి

జీవితరహస్యాలు:-ఈపుస్తకంలో మీ దాంపత్యజీవితాన్ని పరిపూర్ణ ఆనందమయం చేసుకోడానికి మీరు వెంటనే తెలుసుకోవలసిన అనేక కొత్తరహస్యాలున్నాయి. వెల రు. 3-50.

యువతి:-యువతులను గురించి మీ రెప్పుడు విని వివి ఎరుగని అనేక కుతూహల విషయాలమయం. వెల రు. 3-50

సంతానం:-దాంపత్య జీవితాన్ని గడుపుతూకూడా సంతానానికి నిరోధానికి 22 సహజ మార్గాలు. వెల. రు. 3-50.

చేతిపనులు:- సబ్బులు, స్నోలు, తైలాలు మొదలయిన 200 రకాల సరుకులు చౌకగా చేసుకొనే పద్ధతులు. వెల రూ. 3-50.

ఆత్మజ్ఞానము:-శరీరాంతరం ఆత్మనుగురించి, యిదివరకెవ్వరికీ తెలియనివి, పరిశోధకులు కొత్తగా కనుగొన్న అద్భుత విషయాలు. వెల. రు. 2-50.

ఉద్యోగదర్శిని:-మన దేశంలోగల అన్నిరకాల ఉద్యోగాలు, వాటికి కావలసిన అర్హతలు, పాందేమార్గాలు. వెల రూ. 5.

విద్యాదర్శిని:-మనదేశంలో చెప్పే 200 రకాల చదువులు, వాటివల్ల కల్గే ఉద్యోగాలు, లాభాలు, అవి చెప్పే పోట్లు మొదలయిన సర్వవిద్యావివరాలు వెల రూ. 5.

పివాటే కనిన ఎ. యస్. మూర్తి M.A., పెద్దమనుగా పంపవపరమలేదు. పోస్టు ఖర్చులు ఉచితం. దివిసీవప్రచురణలు, ఏలూరు (ఆంధ్రప్రదేశ్) ఉత్తరం వ్రాస్తే వి. పి. పోస్టుద్వారా మీ యింటికి పంపుదును.

SWASTIK

ప్రకటన (ఆంధ్ర జిల్లాలు)

పోలీసు కానిస్టేబుల్సు పుస్తకాల కొరకు దరఖాస్తుదారులు 15-3-60 లేదీ వుదయము 10 గంటలకు కర్నూలు, గుంటూరు, కాకినాడ, మచిలీపట్నం, నెల్లూరు, విజయనగరము జిల్లా పోలీసు కార్యాలయాలలో యింటర్వ్యూ చేయబడుదురు.

ఆర్జీదారులు వారి అర్జీలతోపాటు వారియొక్క వయస్సును, విద్యను గురించిన అసలు సర్టిఫికేటులను తీసికొని రావలసినది.

ఆర్జీదారులు ఎత్తులో 5' 6½" పంపే తక్కువ వుండకూడదు. పూర్తి పూపిరి పీల్చినప్పుడు కనీసము 2½" ల విస్తరింపు కలిగి రొమ్ముకొలత 34½" వుండవలెను.

వారు మూడవఫారము లేక 8 వ తరగతివరకు చదివివుండవలయును. మరియు వయస్సులో 18 సంవత్సరములకు పైగా 24 సంవత్సరములకు లోపుగా వుండవలయును.

మాజీ సైనికులుగా వున్నవారు, వారి సైనికోద్యోగకాలము తీసివేయగా 26 సంవత్సరములకు లోపుగా నుండవలెను.

మరా:-ఆదిమ నివాసులైనవారు లేక కొండజాతులకు చెందిన ఆర్జీదారులు 5' 3" ఎత్తుగలవారు వేయబడుదురు యుక్తమైనవో అర్హులు.

జె. ఎస్. నల్లానా
అసిస్టెంటు యింస్పెక్టరు జనరల్ ఆఫ్ పోలీసు, ఆంధ్రప్రదేశ్. హైదరాబాదు.

సి. పి. డబ్ల్యుడి. బెంగుళూరు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు బెంగుళూరు సెంట్రల్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. హెంగుస్టాన్ యేర్ క్రాఫ్ట్ పోస్టు, బెంగుళూరు-17 వారు భారత అధ్యక్షునికి మారుగా, సి. పి. డబ్ల్యుడి వారు ఆమోదించిన కంట్రాక్టర్లనుండియు, రైల్వేలు, ఎంఇఎస్, స్థానిక పి. డబ్ల్యు. డి వారు అంగీకరించిన కంట్రాక్టర్ల నుండియు "పాండుచ్చేరిలో, పాండుచ్చేరి మెడికల్ కాలేజి మాయి హాస్పిటల్ కట్టుటకు సంబంధించి రెండు అంతస్తుల నివాసగృహములు IV టైపు. D II టైపు 24 నెంబర్లు కట్టుటకు." పిలుపునివ్వ అయిటులు కోటు టెండర్లు 19-3-1960 తేదీన మ॥ 1 గంట వరకు దాఖలు చేయుకొనుచున్నారు. ఈ కట్టడములపట్టికలు మొత్తము రు. 5,27,282 పరావత్తు సొమ్ము రు. 10,446 అనగా సుమారు 1-1/2 శాతంలకు టెండర్లు తెలుపబడును. పరావత్తు సొమ్ము, సేవ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి, పాండిచ్చేరిలోను టెండరుకు జతపర్చవలెను. టెండరు పరతులు, నిబంధనలు కోరవలసినవారు, పై అధికారి ఆఫీసునుండి పనిదినము లన్నింటలో 17-3-60 లేదీ మధ్యాహ్నం 2 30 గంటల వరకు సెటు 1టికి రు 15/- వంతున (యీ సొమ్ము తిరుగరాదు) చెల్లించి పొందవచ్చును. పరావత్తు సొమ్ముపై వివరము చెల్లించని టెండర్లు వెంట పనికారంపబడును. DA: 972 (8)

టెండరు ప్రకటన

కైకలూరు పంచాయితీలో యీదినువ పనులకు పిలువబడిన టెండర్లు ది 17-3-60 వ తేదీ లక్ష్మీవారం పగలు 4 ఘంటలవరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే తీసుకొనబడును. పదరు లేదీ 4-30 గంటలకు టెండర్లు తెరువబడును.

1. మార్కెటు ఏరియాలో 2 భవనములను నిర్మించుట రు. 45500/- — టెండరు డిపాజిట్టు రు. 2275
2. గాంధి విగ్రహమువద్ద ప్రవేశములో స్టేజి నిర్మించుట రు. 500/- — రు. 25
3. ప్రవేశములవద్ద Tuble wellsను నిర్మించుట — కొలేపన్లు కోరబడినవి.

పై పనుల వివరములు పరతులను ఆఫీసునుండి తెలుసుకొనవచ్చును.

కైకలూరు పంచాయితి
28-2-1960.

కె. అప్పారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

పూవు మీ అదృష్టం చెప్పగలదు



మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీపరిస్థితి దర్శనగురించిన్నీ మీరు తెలుసుకోవగోరినట్లయితే ఒక రూపాయి కాగితముపై మీకు యిష్టమగు ఒక పువ్వుపేరున్నూ, మీరు వ్రాయాలేది, పేరి వివరములున్నూ, మీ పరిస్థితి చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపండి. జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మీము, నుజీంచి, మీరు కోర్దువ్రాసిన లేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, వ్యవహారములలో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, కూర్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాత్తుద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా రూపవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రము వి.పి.గా పంపగలము. (వి.పి.చార్జీలు ప్రత్యేకం) జాతకగ్రహము లేవైనా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము, వివరములు మీ పూచీపైన పంపబడును. మేము పంపిన భాగట్టా మీకు తృప్తిగా లేనియెడల పైకమువాపసు. ఒక పారిపోవీ (లండి, అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt. DevDutt Shastri, Raj Jyotishi (AP-3) Jullundur City.

తయారు చేయువారు అందజేయు
హార్లిక్స్ అభినందనలు
Flex

డాక్టర్ డిగ్రీ పొందండి!

ఇంటిలో తీరికగా కూర్చొని వుండేప్పుడు, పోస్టల్ ట్యూషన్ పొంది, ప్రభుత్వ రిజిస్టర్డు హోమియో కాలేజి ద్వారా మీరు డిప్లొమా పొందవచ్చును. ఉచిత ప్రాస్పెక్టస్ వ్రాయండి.

Indian Homoeopathic College,
(AM) Jullundur City

కర్నూలుజిల్లా జడ్జి కోర్టులో
O. P. 36/59.

ఆర్జీదారు: కొక్కనూరు చిన్నపన్న సమస్త రెస్పాండెంట్లు: చిలకల నాగిరెడ్డి వగైరా॥

ఆర్జీదారు తాతగారు కొత్తూరు గ్రామంలో యుండే మయినవరు, సదరు సుబ్బనరసిరెడ్డికన్న, ఆతని ఆ సికన్ని పుత్రులే ప్రాపర్టీ గారియన్ గా నియమించబడినది గనుక ఆర్జీదారులు సీనియరుగా వాయిదా 15-3-1960 తేదికి వెళ్లవలసినదిగా అప్రమత్తులవారు తెలుపుకోవలసినది.

పి వెంకటరెడ్డి, బి. ఎ. బి ఎల్. కర్నూలు, 12-2-60॥ ఆర్జీదారు వకీలు.

టెండరు నోటీసు

తూర్పుగోదావరి జిల్లాపరిషత్, కాకినాడ.

1960-61 సంవత్సరమునకు తూర్పుగోదావరి జిల్లాపరిషత్ నకు స్టేషనరీ సామానులు సప్లయిచేయుటకు కాకినాడ జిల్లాపరిషత్ ఆఫీసులో 18-3-60 తేది పా॥ 4 గంటల వరకు పిలువేసిన కవర్లు తీసుకొనబడును. పదిగు కొలేగ్గ ఆలోజునే పా॥ 4-30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు పరతులు ఆఫీసు పనివేళలు కాలంలో తీసుకొనవచ్చును

(సం) బి బాలకృష్ణమూర్తి, బి. ఎ.,
కార్యదర్శి.

నెల్లూరు మునిసిపాలిటీ

4 తొట్కాలిక పైన సూపర్ వైజర్ల ఉద్యోగములలో రు. 70 115 జీతముపై నియమించబడుటకు, జి.ఇ.ఎస్.ఎస్. నెం. 2597/ఎల్. ఎ./2-11-59 లో విధింపబడిన అర్హతలు గల తగిన అభ్యర్థులు నుండి 15-3-60 తేదీలోగా దరఖాస్తులు కోరడమైనది. క్రింది పంటెకముదాగా నుండి యిందుకు సంబంధించిన ఫారములు పొందవలెను. ఫారము కాపీ 1 టికి రు. 1/- మునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను.

కే. ఎల్. కాంతారావు,
మునిసిపల్ కమిషనరు.

బహిరంగ ప్రకటన

శ్రీ జే. వి. కే. నరసింహారావు తే 1-2-60 నుండి నా సర్వీసులో లేడు. నా కక్షిదారు ఆయనతో యేవైన యెస్టేటు లావాదేవీలు జరిపినను, అవి వారి స్వంతి జవాబు దారీపైనను, బాధ్యతపైనను జరుగుకొనవలసినదని తెలుపడమైనది.

మెటల్ పైప్ వర్క్సు లిమిటెడ్
పి. బి. నెం. 84, గుంటూరు.

కాఫీ బోర్డు, బెంగుళూరు

మైసూరువందు 24-2-60 తేదీన జరుపబడిన కాఫీ పూల్ అమ్మకములలో దిగువనుకు నిమిత్తము యీ క్రింది తెలిపిన రకముల, తరగతుల కాఫీ బోర్డువర్తులద్వారా విడుదల చేయబడినది.

తరగతి నెం.	రకము, తరగతి.	(కిల్లోన్‌లలో) పరిమాణము	50 కిల్లోన్ లేక సుమారు 112 పౌనులయూనిట్ 1టికి ధరల వివరములు (రూపాయలలో పౌన్సుతద్దె, పర్కున్సు తద్దె (అమ్మకంపన్ను, స్థానిక పన్నులు ప్రత్యేకం.)
ప్లాంటేషన్ — 1958/59 పంట			రు.
ప్లాంటేషన్	ఏ	9,474	150.00 టు 228.10
	బి	2,146	170.10 టు 211.10
	టి	50,520	180.00 టు 200.00
	పిబి	1,649	209.60 టు 234.90
II ప్లాంటేషన్	ఏ	5,000	198.25
	బి	5,100	194.10
	టి	900	196.95 టు 197.00
	ప్లాట్సు	4,742	148.00
	బల్క్	21,400	170.00 టు 182.60
1959-60 పంట			
ప్లాంటేషన్	ఏ	8,08,000	210.10 టు 220.95
	బి	86,960	200.00 టు 205.60
	టి	1,06,800	191.50 టు 196.65
	పిబి	97,500	228.00 టు 235.85
	మొత్తం	5,68,760	
అరేబికా చెర్రీ — 1958/59 పంట			
అరేబికా	చెర్రీ ఏ	9,708¾	198.20 టు 200.20
,,	మిక్స్‌డ్ ప్లాట్స్	2,189¼	186.10
,,	ప్లాట్సు	1,188	170.60 టు 188.10
,,	పిబి	1,993	171.15 టు 197.00
,,	ప్లాన్సి పిబి	1,000	194.00
,,	మిక్స్‌డ్ టైప్ బిసి	220	183.20
,,	ప్లాన్సి బి. బి.	1,015	180.00
అరేబికా	చెర్రీ బల్క్	5,998	186.00 టు 188.95
	మిక్స్‌డ్ టైప్ బల్క్	11,782½	140.00 టు 150.10
	క్లీనింగ్స్ ఏ	2,814	196.20
,,	బిసి	2,206	185.00
,,	ప్లాట్స్	600	198.00
	ఎస్. పాడ్. ప్లాట్స్	6,800	186.10 టు 198.95
,,	పిబి	22,475	193.15 టు 197.95
,,	బ్రేయేజ్	17,800	126.00 టు 145.00
	మూన్. బ్రౌన్స్ బ్రి.	1,800	153.15
	మూన్‌సూన్ ఏ	975	173.15
	మూన్‌సూన్ పిబి	900	168.15
	మూన్‌సూన్ బ్రేయేజ్	925	161.15
		91,384½	
రొబస్టా — 1958/59 పంట			
రొబస్టా	చెర్రీ ప్లాట్స్	2,42,748	158.00 టు 180.20
రొబస్టా	క్లీనింగ్స్ ప్లాట్స్	16,200	155.00 టు 162.00
రొబస్టా	చెర్రీ పిబి	90,495	165.00 టు 180.20
రొబస్టా	చెర్రీ బ్లాక్స్/బ్రౌన్స్	31,730	131.50 టు 140.00
రొబస్టా	బిట్స్	1,877	110.00 టు 115.05
రొబస్టా	బల్క్	18,469½	163.00 టు 170.60
రొబస్టా	ఎస్. పాడ్. ప్లాట్స్	5,000	168.00
రొబస్టా	క్లీనింగ్స్	1,282	175.85
రొబస్టా	చెర్రీ బి	7,803½	167.00 టు 171.85
రొబస్టా	ఎస్. పాడ్. పార్చిమెంటు	6,300	160.00 టు 171.85
రొబస్టా	ప్రింట్ బ్లాక్స్ బ్రౌన్స్ బిట్స్	95	140.60
రొబస్టా	పార్చిమెంటు ప్లాట్స్	125	168.85
రొబస్టా	మూన్‌సూన్‌డ్ ప్లాట్స్	150	160.15
మూన్‌సూన్‌డ్	రొబస్టా బ్రేయేజ్	325	142.15
బ్రేయేజ్	రొబస్టా బల్క్	455	132.60
రొబస్టా	స్వీపింగ్స్	1,085	145.60
		4,24,140	
	మొత్తం	11,95,065½	

కొనుగోలుదార్లు తమకు కావలసిన పరిమాణములు, రకములు వారికి దమీపమందున్న డీలరుద్వారా పొంద గోరడమైనది.

బెంగుళూరు,
2-3-60.

జి. ఎస్. శ్రీనివాసన్, ఐ. ఏ. ఎస్.
చీఫ్ కాఫీమార్కెటింగ్ అధికారి.

క్రీడారంగం

బొంబాయికి విజయసూచన: సర్వీసెస్‌బాయ్స్‌మన్ వైఫల్యం

రంజీట్రోఫీ పోటీలో రామ్‌చంద్ సెంచరీ

న్యూఢిల్లీ, మార్చి 5: బొంబాయి, సర్వీసెస్ రంజీ ట్రోఫీ సెమి ఫైనల్ పోటీలో సర్వీసెస్ సంకటస్థితిలో పడింది. నేను, మూడవరోజు సాయంకాలం ఆట ఆపుచేసేనరికి ఇన్నింగ్స్ ఓటమి తప్పించుకొనేందుకు సర్వీసెస్ 190 పరుగులు చెయ్యవలసి వున్నది. రెండవ ఇన్నింగ్స్ వికెట్లు ఎనిమిది మాత్రమే యింక మిగిలివున్నవి. శ్రీ రామ్‌చంద్ (బొంబాయి) సెంచరీ సాధించడం నేటి ఆటలో ఒక విశేషం.

రెండవ ఇన్నింగ్స్‌లో సర్వీసెస్ రెండు వికెట్లకు 80 పరుగులు చేసింది. శ్రీ రామ్‌చంద్ 100 పరుగులు చేసి ఔట్ కాలేదు. పెంచారీ పూర్తిచెయ్యడానికి 202 నిమిషాలు పట్టింది. ఏడు బౌండరీలు కొట్టారు. తొమ్మిదవ వికెట్ జంటగా ఈయనా దివాడ్కర్ 184 పరుగులు సాధించారు.

చేతిపాయం కొలానికి స్కోరు యిలా ఉంది:

సర్వీసెస్: మొదటి ఇన్నింగ్స్—146.

బొంబాయి: మొదటి ఇన్నింగ్స్—తొమ్మిదివికెట్లకు "డిక్లేర్" చెయ్యగా 416.

(ఎస్. ఎల్. అప్టే 11, ఎస్. జె. అధికారి-6, హాగ్గికర్ 87, ఎ. జి. తెలి 7, కన్నా-10, ఉమ్రిగార్-124, అమ్రిమాలా-7, రామ్‌చంద్-100 (ఔట్ కాలేదు), టాక్ హాలే-7, దివ్‌దర్-54, జి. గార్-0 ఔట్ కాలేదు, ఎక్స్‌ట్రాలు 7; సుబ్రం ద్రనాథ్ 92 పరుగులకు ఆరు వికెట్లు, ధాని 82 పరుగులకు రెండు వికెట్లు, రమేష్ 90 పరుగులకు ఒక వికెట్ పట్టారు.)

సర్వీసెస్ రెండవ ఇన్నింగ్స్-రెండు వికెట్లకు 80 పరుగులు.

(సహీపత్ సింహ్‌జీ-25, లత్వా సింగ్-0, ఎ. శేషగిరి 42, (ఔట్ కాలేదు), భూపేందర్ సింగ్ 12 (ఔట్ కాలేదు) ఎక్స్‌ట్రా-1.

క్రికెట్ ఫైనల్‌కు మైసూరు జట్టు

వాసుదేవమూర్తికి నాయకత్వం

బెంగుళూరు, మార్చి 5: రంజీట్రోఫీ జాతీయ క్రికెట్ ఛాంపియన్‌షిప్ ఫైనలుపోటీకి మైసూరు జట్టుకు నాయకుడుగా శ్రీ కె. వాసుదేవ మూర్తిని ఎన్నుకున్నారు. శ్రీ ఏ ఎస్. కృష్ణస్వామి రాలేకపోతున్నందువల్ల పైఎన్నిక జరిగింది.

మైసూరు జట్టుకు ఇంకా క్రింది వారిని ఎన్నుకొన్నారు.

శ్రీయుతులు కె. వాసుదేవమూర్తి (కెప్టెన్), ఎస్. నజరత్ (వైస్-కెప్టెన్) ఎమ్. సూర్యనారాయణ, జి. వై. అల్వా, పి. ఆర్. అశోకానంద్, వి. సుబ్రహ్మణ్యం, రాజగురవ్, కె. ఎస్. శివ్వనాథ్, ఎస్. కృష్ణమూర్తి, దీపక్ దాసి గుప్త, ఎస్. వి. రంగరాజ్, ఎల్. పి. శ్యామ్, సి. ఎమ్. వరదరాజ్, సి. వి. భరద్వాజ్.

స్టాండ్‌బైలు: కె. ఎమ్. రామప్రసాద్, హెచ్. పుట్టకెంపన్న.

ఫైనలు పోటీ మైసూర్-బొంబాయిలకు మార్చి 10వ తేదీ నుంచి బొంబాయిలో జరుగుతుంది.

వుడ్‌కాక్‌పై తిరిగి కృష్ణన్ విజయం

బొంబాయి, మార్చి 5: బొంబాయి రాష్ట్రం హార్డ్‌కోర్టు టెన్నిస్ సింగిల్స్ ఛాంపియన్‌షిప్‌ను శ్రీ ఆర్. కృష్ణన్ గెలుచుకొన్నారు. నేడిక్కడ జరిగిన ఫైనలుపోటీలో భారత్ ఛాంపియన్ ఆస్ట్రేలియా ప్రముఖ ఆటగాడు శ్రీ డబ్ల్యు. వుడ్‌కాక్‌ను 6-4, 6-1 గేముతో ఓడించారు.

వియత్‌నామ్ ఆటగాళ్ల రాక

మద్రాసు గుంటూరులలో టేబుల్ టెన్నిస్ పోటీలు

మద్రాసు, మార్చి 5: భారత్‌లో అడుగుపెట్టిన పొట్ట పర్యటించేందుకై వచ్చిన వియత్‌నామ్ టేబుల్ టెన్నిస్ జట్టు ఢిల్లీనుంచి విమానంలో నేటి సాయంకాలం మద్రాసు చేరుకొన్నది.

ప్రపంచంలో తృతీయ స్థానం వహిస్తున్న వియత్‌నామ్ టీములో శ్రీ మైవాన్ హువా (ఈయన రెండవ పార్టు ఆసియా ఛాంపియన్), హువాన్ నివాన్ గోక్, లవోడుయాంగ్‌లు, మెక్కెర్ డోక్కవన్ బూయాంగ్‌లు, నేడు మార్చి తొమ్మిదవ తేదీన గుంటూరులో ఎగ్జిబిషన్ పోటీలలో పాల్గొంటారు.

ప్రపంచం టేబుల్ టెన్నిస్‌లో జపానుకు అగ్రస్థానం పొంది చిట్టెవ స్థాన్ జిబ్యాటు, పెన్‌హోల్డర్ పట్టా వియత్‌నామ్‌లో పెద్దగా ఉపయోగం లేదని వీరు చెప్పారు. తాము పెద్దదూరబ్బరు బ్యాటులే ఉపయోగిస్తామని, ఒగిగురా, సటోహ్ వంటి వారిలను ఇట్టి బ్యాటుతోనే ఓడించామని వారు ప్రస్తుతపు ఆసియా ఛాంపియన్ శ్రీ హువా నొప్పారు.

6, 7 తేదీలలో వియత్‌నామ్, భారత ఆటగాళ్లకు మద్రాసులో పోటీలు జరుగుతాయి.

రేపల్లెలో బాడ్మింటన్ పోటీలు

మల్లయ్య జట్టు గెలుపు

రేపల్లె, మార్చి 1: ఇచ్చటి తాలూకా క్లబ్బు వారిచే నిర్వహింపబడిన అఖిల భారత ఆరవ బాడ్మింటన్ పోటీలలో ఫైనల్ ఫైనల్స్‌లో మల్లయ్య జట్టు, కోకినాడ (ఆర్. సూర్యనారాయణ, డి భావనారాయణ పాపారెడ్డి రాధా) మద్రాసు రహీంతుల్లా జట్టును నోడించింది. స్కోరు 29-15, 14-29 29-20, 29-28 స్కోరుతో నోడించారు.

పెడనలో బాడ్మింటన్ పోటీలు

పెడన, మార్చి 3: దిరిక్రియేషన్ క్లబ్ (పెడన, కృష్ణాజిల్లా) ఆధ్వర్యాన అఖిలభారత బాడ్మింటన్ పోటీలు జరుపబడును. పోటీలు ది 29-3-60 నుండి ప్రారంభిమవుతవి. ఎంట్రీలు పంపుటకు ముగింపుతేదీ 20-3-60 ఎంట్రీలు ఎన్. వి. సుబ్బారావు, కార్యదర్శి దిరిక్రియేషన్ క్లబ్, పెడన, కృష్ణాజిల్లా, అన్నిచిరునామాకు పంపవలెను.

భీమవరం కళాశాల ఆటల పోటీలు

భీమవరం, మార్చి 1: ఇటీవల యిక్కడి జిల్లా మునసబు శ్రీ యేకృష్ణమూర్తిగారి అధ్యక్షతను స్థానిక కళాశాల విద్యార్థుల వార్షిక ఆటల పోటీలు ఖేలావధర్ల రంగస్థలములో అతి వైభవముగా జరిగినవి.

హైజంపు: బి. జానసన్, హాస్పెల్ అండ్ జంపు: బి. యస్. సేలంకటను, లాంగుజంపు: మడేపిఫిల్లు, షాట్ పుట్: డి. సూర్యచంద్రరాజు, హేమర్‌త్రో: ఎ. రామప్రసాద్, వాతావాలు: మడేపిఫిల్లు, జావెలిన్ త్రో: బి. జానసన్, 100 మీటర్ల పరుగు: జేన్సు రాజేంద్ర, 200 మీటర్ల పరుగు: కె. జ్ఞానరాజు, 400 మీటర్ల పరుగు: ఎ. హెచ్. ఎస్. ఎస్. ప్రకాష్, 800 మీటర్ల పరుగు: జి. రామరాజు, 1500 మీటర్ల పరుగు: జి. రామరాజు, 110 మీటర్ల హర్డిల్సు: డి. సూర్యచంద్రరాజు, 4×100 మీటర్ల రిలే: ప్రకాష్ అండు పార్టీ, డిస్కస్‌త్రో: డి. సూర్యచంద్రరాజు.

మురుందపరం దోపిడీ నేరం

11 మందిపై ఆరోపణ

రాజమండ్రి, మార్చి 2: పెద్దాపురం తాలూకా మురుందపరం గ్రామంలో గత సంవత్సరం ఆగస్టు 4 వ తేదీన సుమారు 20 మంది ఆయుధధారులయిన శ్రీ నల్లజల్ల పట్టిరాజు, శ్రీమతి నల్లజల్ల పేరమ్మగారల ఇళ్ళపై దాడిచేసి సుమారు రు 20 వేలు విలువచేసే ఆస్తిని అపహరించారు.

ఈ సందర్భంలో హైదరాబాదులోని సెరిఫరోగోధన విభాగం ఉద్యోగులు దర్యాప్తు జరిపి కొందరు ముద్దాయిలను అరెస్టుచేశారు. రాజమండ్రి అసిస్టెంటు సెషన్స్‌జడ్జి శ్రీ పి. రామచంద్రరావు విచారణ జరుపుతున్నారు.

దీనిపై 11 మందిపై నేరారోపణ జరిగింది: కొలిటి పాపయ్య, సువ్వారి రాములు, బొమ్మాళి అప్పలరాముడు, గువ్వారపు లక్ష్మయ్య, వొమ్మరపల్లి దండాశి, జె అరవాలు, కిరణి అప్పడు, బొమ్మాళి కొమయ్య, మొంకొటి గురువులు, పోలాకి ఎండుగుడు, గువ్వారపు రామమూర్తి.

నేరారోపణల తిరస్కరణ అనవసరపట్టిక్ ప్రాసిక్యూటర్ శ్రీ జి. సత్యేంద్రకృష్ణ వాదిస్తున్నారు. హైదరాబాదులోని కేంద్ర సెరిఫరోగోధన విభాగం ఇన్‌స్పెక్టరు శ్రీ గువ్వూరి రామకృష్ణారావు, సబ్-ఇన్‌స్పెక్టర్ జె. బలరామమూర్తి ఆయనకు సహాయపడ్డారు.

మొంటి ఇద్దరు ముద్దాయిల తీర్పు: శ్రీ ఎస్. ఆర్. కె. పాపయంతరావు. శ్రీ ఎస్. రామలింగం, 6-వ ముద్దాయి తరపున శ్రీ మద్దూరి శివరామకృష్ణయ్య మిగతా ముద్దాయిల తరపున శ్రీ ఎం. బి. బి. ఎస్. ఆర్. శర్మవాదిస్తున్నారు. స్వ. వి.

అవినీతి నిరోధక మార్గం

మధ్యప్రదేశ్ శాసనసభ్యుని సూచన: ముఖ్యమంత్రి నిరాకరణ

భోపాల్, మార్చి 3: 'అవినీతి నిర్మూలనకు ఉపయుక్తమైన కార్యాలలో ఒకటిగా, శాసనసభ సభ్యులు, మంత్రులు తమ దస్తావేజులను వివరాలను స్వచ్ఛందంగా శాసనసభ సచివాలయానికి తెలపాలి' అని రాష్ట్ర శాసనసభలో స్వతంత్ర సభ్యుడు శ్రీ అర్జున్ సింగ్ సూచించారు. కాని పరిపాలనపద్ధతి కాదని ముఖ్యమంత్రి త్రోసిపుచ్చారు.

శ్రీ అర్జున్‌సింగ్ సభాపతికి వ్రాసిన లేఖలో పై సూచన చేశారు. తనకున్న చర, స్థిరాస్తుల వివరాలుకూడా తెలియజేశారు. ఆ లేఖను సభలో చదివి వినిపించారు. ఈమధ్య ప్రధాన మంత్రి చెల్లించిన అభిప్రాయాన్ని బట్టే ఈ సూచన చేస్తున్నానని శ్రీ సింగ్ తన లేఖలో పేర్కొన్నారు.

ఇలాంటి సూచనలన్ని, శాసనసభ్యులనియోగితీ శింకిస్తున్నట్లవుతున్నదని, నిజంగా ఈ సూచనను పాటించడం జరిగితే, మంచివారెవరూ శాసనసభ్యులుగా రారని, కేవలం శాసనసభి గౌరవాన్ని కించపరచడమేగాక భవిష్యత్తుకు కూడా ఈ సూచన మంచిదికాదని ముఖ్యమంత్రి శ్రీ కిట్టూ చెప్పారు.

గుడివాడ కళాశాలలో నాటకకళా బోధన

సంగీత నాటక అకాడమీ తోడ్పాటు: ప్రధానాధ్యాపకుని వివరణ

గుడివాడ, మార్చి 5: నాటకకళా బోధనకు శ్రీ బసవరాజు వెంకటసుబ్బారావు అధ్యాపకుడుగా ఈ యేడు తిరగతుణ ప్రారంభించామని, ఇందుకు రాష్ట్ర సంగీత నాటక అకాడమీ ఆంధ్ర నాటక కళాపరిషత్తు ద్వారా ఆర్థిక సహాయం అందజేసిందనీ ఇక్కడి శ్రీ అక్కిచెట్టి నాగేశ్వరరావు కళాశాల దర్శకులు వార్షికోత్సవ సందర్భంలో ప్రధానాధ్యాపకుడు శ్రీ ఎ. ఎఫ్ త్యాగరాజు తెల్పారు.

పరకు గుంటూరు సైన్సు కళాశాల ప్రధానాధ్యాపకుడు డా॥ డి. జగన్నాథ రెడ్డి అధ్యక్షతన వహించారు. అధ్యాపకులు, విద్యార్థులు, పలువురు పురప్రముఖులు హాజరయ్యారు. కళాశాలలోని వివిధ సంఘాలు నిర్వహించిన కార్యక్రమాలను మూర్చి ఆయా సంఘాల కార్యదర్శుల నివేదికలు సమర్పించారు.

ప్రధానాధ్యాపకుడు తమ నివేదికలో దీని వివరాలు పేర్కొన్నారు. గతి సంవత్సరంలో కంటే ఈ యేడు కళాశాలలో ఎక్కువమంది విద్యార్థులు చేరారు. ఇప్పుడు మొత్తం 670 మంది విద్యార్థులు, 48 మంది అధ్యాపకులు ఉన్నారు. విశ్వవిద్యాలయం నిర్వహించిన పరీక్షలలో ఈ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలను సాధించారు. ఇంటర్‌యూనివర్సిటీ తరగతి పరీక్షలలో నూటికి 68 మంది, వివిధ డిగ్రీ పరీక్షలలో నూటికి 50 నుంచి 100 మంది ఉత్తీర్ణులయ్యారు. ఢిల్లీలో రిపబ్లిక్ దినోత్సవం నాడు జరిగిన కవాతు ప్రదర్శనలో పాల్గొనే విధంగా ఈ కళాశాలకు చెందిన విద్యార్థి సైనికుడు శ్రీ వి. శేషగిరిరావు, ఆంధ్ర విద్యార్థి సైనికదళం తరపున ఎన్నికయ్యారు.

ఈ కళాశాలలో యింతవరకు శ్రీ రావి శోభనాద్రి బంగారు పతకం, శ్రీమతి డి. ఎ. త్యాగరాజు బహుమతులు, కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ బహుమతులు మాత్రమే ఏర్పాటయ్యాయి. విద్యార్థులలో విద్యయందు ఆసక్తి సత్ప్రవర్తన పెంపొందింప జేసేందుకు ఎక్కువగా బహుమతులు, విద్యార్థి పతకాలు ఏర్పాటు చెయ్యాలని ప్రజలను విజ్ఞప్తి చేస్తున్నామని,

శ్రీ జగన్నాథరెడ్డి తమ ఉపన్యాసంలో, ఈ కళాశాలకు శ్రీ అక్కిచెట్టి నాగేశ్వరరావు చేసిన సహాయాన్ని ప్రశంసించారు. ఆంధ్ర ప్రాంతంలో ఇది ఉత్తమ కళాశాలగా రూపొందటం సర్వకారణం అన్నారు. ఆంగ్లభాషయొక్క ప్రాముఖ్యాన్ని వివరిస్తూ, దీనిని నేర్చుకొనటంలో మనం న్యూనతాభావం పెటుకొనవలసిన అవసరం లేదనీ, ఇది ప్రపంచభాషగా అభివృద్ధి చెందుతోందనీ చెప్పారు. స్థానిక కళాశాలలు విద్యార్థులను చేర్చుకొనడానికి ఏవో కొన్ని నిర్బంధనియమాలలో పంపాదించిన విజ్ఞానాన్ని కాక, సాధారణ విద్యను ప్రాతిపదికగా నిర్ణయించాలని సూచించారు.

విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ ఎం. సుబ్రహ్మణ్యం కూడా ప్రసంగించారు. శ్రీ ఎస్. హనుమంతరావు వందన సమర్పణం చేశారు.

విద్యార్థులు, "అంటోనీ, క్లియోపాత్రా" నుంచి, "ప్రతాప్ గ్రీయాం" నుంచి కొన్ని దృశ్యాలు ప్రదర్శించారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు - ఉ॥ 7; మ॥ 1-50; సా॥ 7,
ఆంగ్లంలో వార్తలు - ఉ॥ 8; మ॥ 1-30; సా॥ 9]

మంగళవారం, మార్చి 8

హైదరాబాదు (ఎ)

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-40 భక్తి రంజని 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-15 హిం. వా. 8.30 హిందూస్థానీ సంగీతపాఠం.

మ॥ 11-00 ఉన్నతి పాఠశాలలకు 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 హిందూస్థానీ గాత్రసంగీత. 1.30 వాద్య సోలో పి 2-00 ఆంధ్రోనీ సూత్యూస్: నయోలిని 2.10 ఉ. పా. 2.20 వాతశాలలకు (ఉర్దూ) 2.50 వాతావరణ సూచన.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6.15 కన్నడ శ్రోతలకు 7-15 మరాటీ శ్రోతలకు 7-30 సాహిత్యసందిని 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ) 7-50 ప్రసంగము (ఉర్దూ) 8-10 శ్రోతలు కోరిన పాటలు 8-30 మరులక్ష్మి మహాకావ్య 9-15 ఉ. వా. 9-30 విజయవాడ వలె 10-00 హిందూస్థానీ గాత్ర సంగీతం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

(257.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 వాద్య సంగీతం 6-40 భక్తిరంజని 7-15 మాడభూ

రాష్ట్రంలో కేంద్రం ద్వారా భారీ పరిశ్రమల స్థాపన

న్యూస్‌ప్రింట్, మందుల ఫ్యాక్టరీల ఏర్పాటు

ఖాయమని ఆర్థికమంత్రి హామీ

దక్షిణాది అంటే మద్రాసు అనే దృష్టి ఢిల్లీలో తగ్గాలని సభ్యుల సూచన

హైదరాబాదు, మార్చి 5: కేంద్రప్రభుత్వం నెలకొల్పే రెండు ప్రధానమైన పరిశ్రమలు—చెరకు పిప్పినుంచి న్యూస్‌ప్రింటును తయారుచేసే ఫ్యాక్టరీ ఒకటీ, రసాయనాలతో స్థాపించే మందుల (సింథటిక్ డ్రగ్స్) ఫ్యాక్టరీ మరికటి—ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటు కావడం తథ్యమని ఆర్థిక మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు శాసనపరిషత్తులో ప్రకటించారు.

బెంగుళూరులోని హిందూస్తాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీశాఖను హైదరాబాదులో నెలకొల్పడాన్నిగురించి కూడా భారతప్రభుత్వంతో సమాలోచనలు జరుగుతున్నవన్నారు.

1960-61 బడ్జెట్ మీద శాసన పరిషత్‌లో జరిగిన చాలుసుకోజుల చర్చకు ఆర్థికమంత్రి నేడు సమాధానం చెబుతూ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలనే పటుదల ప్రభుత్వానికి కలదంటూ, భారీ పరిశ్రమలు, మరికొన్ని విశేషాలు ఇవి:

తెలంగాణాలో నంశెపారల పర్వపు (వతన్ దారీ) గ్రామోద్యోగుల పద్ధతి

ఇప్పుడే ఈ పద్ధతిని రద్దుచేయడం సాధ్యపడదనుకుంటాను. మనకు యిచ్చం వున్నా లేకపోయినా ఈ పని చేయడానికి కొన్ని సంవత్సరాలు పట్టి వుండాలి. ఇప్పుడే దీనిని రద్దుచేస్తే, నేటి పరిస్థితులలో పెక్కు రకాల కష్టనష్టాలు సంభవించగలవు.

హైదరాబాదు నగరంలో నిరుద్యోగం

ఈ పరిస్థితి తీవ్రంగా చేసే చర్యలకు అవసరమైన ప్రణాళిక తగిన విధులను ప్రభుత్వం అందుబాటు చేస్తుంది. రాష్ట్ర రాజధానిలో నిరుద్యోగ నివారణకు నియమించిన పంథుం సిఫారసులప్రకారం ముందుగా పది లక్షల రూపాయలు కేటాయించాము.

బంజర్ల పంపిణీ

పేదలకు కేవలం బంజరు భూములు పంచి పెట్టడంతో పరిహారం, లాభం లేదు. భూమితో పాటు దానిని సాగు చేయడానికి అవసరమైన పెట్టుబడిని కూడా స్వల్పంగా నైనా సమకూర్చాలి.

అభివృద్ధి ప్రణాళికలు

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు సమానంగాను, సమ వ్యయంగాను కేటాయించాము. విచక్షణగాని, పక్షపాతం గాని చూపడంలేదు. అదికాక ఇలాంటి విషయాలలో సంకుచిత దృక్పథం పనికి రాదు. వెనకబడిన ప్రాంతాలకు హెచ్చు శ్రద్ధచూపడం న్యాయం. సమర్థనీయం. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలో పరిణత అందవాలు సిద్ధపరచడం పూర్తిగా న్యాయమైనదే. బడ్జెటులో పెద్ద మొత్తాలను కేటాయించి నప్పుడు కొన్ని మొత్తాలు ఖర్చుకాక పోవడం, కొన్నింటికి మించిన ఖర్చు అనేది అసాధారణం కాదు.

మాపాలి. నీటిసప్లయి సరిగా చేయ నప్పుడు శిస్తువసూలుచాకుక్క ప్రభుత్వానికి లేదు.

శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి (కాంగ్రెసు) ఆంధ్రప్రాంతంలో మాజీ-జమీన్ ప్రాంతాలలోని అప్పులు కిస్తీ బకాయిలు రద్దుచేయాలి లేదా వాయిదాల పద్ధతిని చెల్లించడానికి అంగీకరించాలి. బకాయిలమీద వడ్డీ తీసుకోవడంతో ప్రభుత్వం కూడా వడ్డీ వ్యాపారి అవుతున్నది. మైనర్ ఇరిగేషనుకువున్న 7000 రూపాయల పరిమితిని పెంచాలి.

శ్రీ కె. రామజాములు (కాంగ్రెసు) రెవెన్యూశాఖలో అర్జీలు బయటికి రావడానికి విపరీతంగా ఆలస్యం జరుగుతున్నది. బంజర్లు పేదలకుమాత్రమే పంచిపెట్టాలి.

శ్రీ బసవనాయ్యా (స్వతంత్ర) వ్యవసాయకూలీలకు కనీస వేతనాలు నిర్ణయించాలి. మైనర్ ఇరిగేషనులు త్వరగా జరిపించాలి. మద్యనిషేధానికి బంజర్ల పంపిణీకి చేస్తున్న వాగ్దానాలు చెల్లించడంలేదు.

శ్రీ సి. హెచ్. రామేశ్వరరావు (కమ్యూనిస్టు) భూ సంస్కరణలు త్వరగా అమలు జరపకపోవడం కోతనీయం. అంచెలవారీ పన్నుల పద్ధతిని ప్రవేశపెట్టాలి. హరిజనుల ఆర్థికస్థితిని మెరుగుపరచడానికి ప్రత్యేక శ్రద్ధ చూపాలి.

శ్రీ కె. రామచంద్రారెడ్డి (కమ్యూనిస్టు) తెలంగాణాలో వతన్ దారీపద్ధతి దండుగ. దీనికింద ఏదులుకలు కృథా వ్యయం. అది రద్దుచేస్తే ఈ మొత్తం పాడుపు కొంటాడు. వ్యవసాయపురాబడి పన్ను ప్రవేశపెట్టడం మంచిది.

శ్రీ మాధవరావు (కాంగ్రెసు) భూ సంస్కరణలు త్వరగా ప్రవేశపెట్టాలి.

శ్రీ ఎం. వి. ఎస్. సుబ్బరావు (కాంగ్రెసు) రోస్టా జిల్లాలలో వరదల వల్ల పంటలు తగ్గించే ఏర్పాట్లు త్వరగా జరగాలి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (స్వతంత్ర) గాజకీయ బాధితులకు భూములు సంక్షేమశాఖల్లో సమానమైన బాధితులకు సహాయం జరగలేదు. పలుకుబడి, కక్షికలవారికే భూములు యిచ్చారు. వాణిజ్యపు పంటలమీద పన్ను రద్దుచేసి వ్యవసాయపు రాబడి పన్ను ప్రవేశపెట్టడం మంచిది.

మందసా అగ్నిప్రమాదం

శ్రీ గొల్లపల్లి (స్వతంత్ర) ప్రతి తాలూకా కేంద్రంలోను అగ్నిమాపక పథకం వుండాలి. శ్రీకాకుళం జిల్లా మందసాలో ఈమధ్య అగ్నిప్రమాదంలో 12,000 మందికి నీలవ నీడ లేకుండాపోయింది. ఎడెనిమిది లక్షల ఆస్తినష్టం సంభవించింది. వలసగుడు తరచుగా, పక్షపాతంకూడా వుంది. ఒక రిటైర్డ్ గ్రామోద్యోగికి ప్రావిడెంటు ఫండు వగైరాలలోవచ్చిన 15000 రూపాయలు కిరసనోట్లు అగ్నిపాలయాయి. దగ్గరలోవున్న బరంపురానికి అగ్నిమాపకదళం పంపమని కోరగా, అది బిహార్‌భాగం కనక ఆ ఇంజనులు రావడానికి విలువవచ్చాయి అని వచ్చివుంటే ఈపరంతగ్గేది.

శ్రీకాకుళం జిల్లాలోని కొన్ని ప్రాంతాలవారు, ఇప్పటి పరిస్థితులు ఇకముందుకూడా కొనసాగితే శిక్షలు చెల్లించక నిరాకరించే పరిస్థితులుఏర్పడవచ్చు. పదిపంచత్సరాలుగా అక్కడ మైనర్ ఇరిగేషనులను అభివృద్ధిచేస్తున్నాము. అయినా అధికారుల పక్షపాతితో శిస్తులవసూలు జరుగుతున్నది. పరిపాలనా వికేంద్రీకరణ జరిపామని అంటారే గాని స్థానికాధికారులకు స్వతంత్రించి ఏ నిర్ణయం చేయలేకపోతున్నారు. కరువుపరిస్థితులకు వర్తించే కోడ్‌ను మార్చాలి. మైనర్ ఇరిగేషనులకు విడిగా అసిస్టెంటు ఇంజనీరును వేయాలి. పట్టాదారులకు నోటీసు ఇవ్వకుండా జరిపే పర్వ్యే పటేల్ మెంటులు నిరుపయోగం. పేర్లమార్పు భూముల రిజిస్ట్రేషన్ పెరిగిపోతున్నది.

చర్చ పూర్తికాకముందే సమావేశం సోమవారానికి వాయిదాపడింది.

నాగార్జునసాగర్

(1 వ పేజీ తరువాయి)

నిక్, యావద్భారతి జనాభాకి కూడా అత్యంతమైన కీర్తి ప్రతిష్ఠలను ఆర్జిస్తున్నారు. ఈనూతన కార్యక్రమాన్ని నిర్గించటానికి ఆ ఆదిశేషునకైనా అలసిగాడని అనుకోవటమన్నాను.

ఎట్టి ప్రత్యేక సౌకర్యాలు లేకపోయినా, వుండటానికి ఇళ్ళు లేకపోయినా సూర్యనమస్కారాలతో లేచి పనిచేసి పడుకోవటం, రెండు దోసిళ్ళలో నిండుకుండా, చీలిక లూ వాలిక లూ అయిన గుడ్డలతో గీతితో పనిచేసే కార్మికులను చూచి హృదయము ద్రవించని దేశభక్తుడు వుండడు.

వాళ్ళు గైదేశ్వ క్రితం రుప్పలు. దిబ్బలుగావున్న ఈస్థలం ఇప్పుడు ఒక మహానగరంగా విలసిల్లుతున్నది. ఈ దృశ్యాన్ని చూస్తూ, ముందు ముందు వాగర్జునసాగరం జలాలను ఈ దీక్షువారి మీదువారివున్న సేతువుఅందచేసినప్పుడు అని సస్యశ్యామల క్షేత్రాలుగా అతిశయించే దృశ్యాన్ని మనో నేత్రం ముందు సాక్షాత్కరించుకొంటే ఆనందంతో పొంగిపోనివారుగా ఎవరుంటారు?

నెల్లూరులో మహత్తరమైన కార్యక్రమం అపూర్వమైనది. మన ఇంజనీర్ల దక్షతి అద్వితీయమైనది. మన ప్రజల త్యాగ సామర్థ్యాలూ, శక్తి భక్తి అనన్యసామాన్యమైనవి. మనము అధికారోపార్జిత్తో ఇదివరకే ఇతరులకు సహాయపడుతున్నాము. ఇక ఈ ప్రాజెక్టులవల్ల వచ్చే ఉత్పత్తి యావద్భారతానికి లభ్యము కావలసిన. అందువల్ల దీనికి కేంద్రము ప్రత్యేకసంబంధమైన ఇబ్బంది ఏమీ కలుగనివ్వనని. ఈ విధంగా మనకు ఢిల్లీ నేత్రే మన్నుమంత్రి, ప్రణాళికల మంత్రి, ఆర్థికమంత్రి కేంద్రం పుష్కలంగా ద్రవ్యం సహాయం చేసే ఏర్పాట్లుచేసుకురాగలరనినమ్ముతున్నాను ఈ కొలనువల్ల మార్కాపురం, పలవాడు, మిరుకొండ, కనిగిరి, దర్శి పొదిలి తాలూకాలలో 1400 గ్రామములకు లాభకరములుకుతుంది. ఈ ప్రాజెక్టు మొదటిదశలో ఆగేదగాదనీ, నెల్లూరు జిల్లా మెట్టప్రాంతాలకుకూడా దీనివల్ల ఫలితాలు అందేవరకూ ప్రజలు మిక్కిలి మించరారనీ, మిక్కిలిమించరాదనీ కోరుతున్నాను, ఈ సారంగము త్వరగా త్వరగా ఎట్టిప్రమాదాలు జరగకుండా నిర్విఘ్నంగా జరగాలనీ, అందరకు ఈ నాడు విఘ్నేశ్వర పూజకరిగిందనీ కోరుతున్నాను.

'వ్యయమంతా కేంద్ర ప్రభుత్వమే భరించాలి'

పిమ్మట ప్రణాళిక మంత్రి శ్రీ పిడితల రంగారెడ్డి ఇట్లా ప్రసంగించారు: జాతి కంతటికీ గర్వకారణమైన ఈ ప్రాజెక్టును కేంద్రప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా పరిగణించి, దీనికి అయే వ్యయం అంతా తానే భరించాలి. పరిపక్వతులై పని చేస్తున్న ఇంజనీర్లకు కార్మికులకు నా జోహారులు, ఇక్కడి జరిగే కార్యక్రమం చూస్తేనే మన వాళ్లు 350 కోట్లేగాదు అయిదారు వందల కోట్ల రూపాయలుగూడా అవలీలగా ఖర్చుచేసే సామర్థ్యం కలిగి వున్నారని తెలియగలదు. పోచంపాడు, శ్రీశైలం, వంశధార తుంగభద్ర ఎగువకాలువ, సీలేరు ప్రాజెక్టులు పూర్తి అయ్యాక ఆంధ్రదేశం సర్వతోముఖంగా అభివృద్ధిపొంది, అన్నదాతగా విరాజిల్లగలదనీ, పశుసంపదలతో తుళతూగగలదని ఆశిస్తున్నాను. ఈ ప్రాజెక్టుకు అవసరమైన ద్రవ్యం కేంద్రం ఇవ్వాలని గట్టిగా ఢిల్లీలో కోరుతామని హామీ ఇస్తున్నాను.

మాపరిశీలనలో ఇంజనీరు శ్రీ ఎం. ఎ. రహ్మాన్ కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

హరిఓడ్‌లో నటుల సమ్మె

హరిఓడ్, మార్చి 6: సోమవారం నుంచీ హరిఓడ్‌లో నటులు సమ్మె చేయాలని నిర్ణయించారు. ఈ సమ్మెలో ఎలిజబెత్ టేలర్, డేవిడ్ నివెన్, గారీ కూపర్, జాక్ లేమీ, జెన్నీ రెనాల్, గ్లామెర్ ఫార్మ్, టానీ కార్టిస్‌వంటి 1400 మంది పాల్గొంటారు.

పారితోషికాలు పెంచకపోయినందువల్ల సమ్మె చేస్తున్నామని.

టెలీవిజన్ వేదికలో ప్రదర్శించే చిత్రాలపై వచ్చే రాయల్టీలలో కొంత తమకివ్వాలని నటులు అడుగుతున్నారు. ఫిలిం పరిశ్రమలవారు నిరాకరించారు. సమ్మెకు కారణం ఇదే.

ట్రక్కులు & లారీలు

టెండరు ద్వారా అమ్మకము

ఈ క్రింద వివరించిన స్క్రాప్స్ క్రయము చేసి, తీసికొని పొవుటకు నిర్ణయించిన ఫారములో టెండర్లు దాఖలు చేయ కోరబడుచున్నవి.

1. టెండరు నెం: DGS&D/S VH/VH-505059-76/21/IV

దాఖలు చేయవలసిన ఆఖరు తేదీ 7-4-60.

(ఎ) వెహికల్ డిపో, మీరట్ వద్ద

15 హండర్డ్ ట్రక్కులు	4×2...చెవర్లెట్	క్లాసు V	7 నెంబర్లు
15 హండర్డ్ ట్రక్కులు	4×2...ఫోర్డ్	క్లాసు V	2 నెంబర్లు
3 టన్నుల లారీలు	4×2...చెవర్లెట్	క్లాసు V	196 నెంబర్లు
3 టన్నుల లారీలు	4×2...డాడ్జ్	క్లాసు V	220 నెంబర్లు
			425 నెంబర్లు

(బి) వెహికల్ డిపో, ఢిల్లీ కన్‌టోన్‌మెంటు

15 హండర్డ్ ట్రక్కులు 4×2...చెవర్లెట్ 4 నెంబరు

ఈ బండ్లన్నియు ప్రఖ్యాతి గాంచిన 4×2 టైపు క్లాసు Vకు చెందినవనియు, ఈ టెండర్లకు ముందుగా విక్రయింపబడిన బండ్లకంటే మేలైనవనియు, ఇవి బాగుగా పని చేయగలవనియు, వీనిలోని భాగము తీసి మరల వేయరాదనియు తెలియపర్చబడినది. టెండర్లకు ఈ బండ్లను తనిఖీ చేసికొనుటకు అన్ని విధములైన వసతులు కల్పించబడును. టెండరు షెడ్యూలులో వివరించిన మరకుల మేరకు యీ బండ్ల యోగ్యతకి అనుమతి యివ్వబడును. అమ్మకము చూపిన బండ్లు, రోడ్లరవాణా పనులకు తగినవిగా యున్నయెడల వానికి అవసరమైన రిజిస్ట్రేషన్ పత్రములు కలిగింపవలసినదిగా వివిధ రాష్ట్ర ప్రభుత్వములు కోరబడి యున్నవి.

బండకు పెట్టే ప్రతి టెండరుపెంట పేరుపేరుగా డిపాజిట్-ఎట్-కాల్ రసీదు జతపర్చి పంపవలెను. పదిరు డిపాజిట్ రసీదులు యీక్రింద తెలిసిన (i) అండ్ (ii) అయిటములు ప్రకారము స్టేట్ బ్యాంక్/రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లయిస్ అండ్ డిస్పోజల్సు న్యూఢిల్లీ వారి పేర పొందవలెను.

(i) టెండరు విలువలో 5% మొత్తమును ఇండియా రూపాయలలోగాని, పౌనులలోగాని స్టర్లింగులలోగాని లేక అమెరికా డాలర్లలోగాని, టెండరు ఆఫరు ఓపెనుగా వుంచు విషయమైన మరకు జరుపుటకు సెక్యూరిటీ డిపాజిట్టుగా చెల్లించవలెను. మరియు

(ii) టెండరు విలువలో 5% మొత్తమును, ధరావత్తు సొమ్ముక్రింద ఇండియా రూపాయలలోగాని, పౌనులలోగాని, స్టర్లింగులలోగాని లేక అమెరికా డాలర్లలోగాని చెల్లించవలెను.

స్క్రాప్స్ వివరము, స్థలము, పెద్ద అంకుల సంఖ్యలు, టెండరర్లకు పనిచేయు, పేలము అమ్మకం మరకులు, సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించుటకు పనిచేయు, స్క్రాప్సును అవి వుండే స్థలములో తనిఖీ చేసికొను విధం మరియు వివరములగల టెండరు ఫారములు కావలసినవారు పెట్టు 1 టికెటు రు/- వంతున (ఈ సొమ్ము తిరుగరాదు) రొకుగా లేక మనియార్డరు ద్వారా, క్యాషియర్, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సప్లయిస్, అండ్ డిస్పోజల్సు, బొంబాయి, కలకత్తా, మద్రాసు, వారినుండి పొందవచ్చు. టెండరు దాఖలు చేసికొనుటకు నిర్ణయించి ఆఖరు తేదీకి ముందు దినము మధ్యాహ్నం 3 గంటలకు, అన్ని స్థలములలోను టెండరు ఫారముల విక్రయం నిలుపుదల చేయబడును.

పైన తెల్పిన నిర్ణయించిన తేదీ నాడు మధ్యాహ్నం 2-30 గంటల వరకు టెండర్లు దాఖలు చేసికొనబడి, అదేదినము మధ్యాహ్నం 3-30 గంటలకు బహిరంగముగా తెరవబడును.

షరా: పై నేలములన్నియు "ఎచ్చటి వచ్చటనే, ఉన్న వున్నట్లే" పద్ధతిన జరుపబడును.

ఏ కారణములు తెలుపకనే, దాఖలైన టెండర్ల నన్నింటిని గాని, కొన్నింటిని గాని, యేదైన ఒకటినిగాని నిరాకరించుటకు డైరెక్టరు జనరల్ అధికారము రిజర్వు చేసికొని యున్నారు.

గవర్నమెంటు ఆఫ్ ఇండియా
డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సప్లయిస్ & డిస్పోజల్సు
నేషనల్ ఇన్సురెన్సు బిల్డింగ్,
పార్లమెంటు వీధి, న్యూఢిల్లీ-1

DA 59/584

విజయవాడలో 8 వేల ఇళ్లకు పాకీదొడ్లు లేవు

పురపాలకసంఘ పరిపాలనా నివేదికలో వెల్లడి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

విజయవాడ, మార్చి 6: ఈ పట్టణంలోని 18,588 ఇళ్ళలో 8885 ఇళ్ళకు పాకీదొడ్లు లేవనీ, 6895 ఇళ్ళలో వీటిని నిర్మించడానికి జాగాయేలేదని పురపాలక సంఘం 1958-59 పరిపాలనా నివేదికలో పేర్కొన్నది.

ప్రకారం పంతులు గారి విగ్రహంవద్ద గల రోడ్డును వెడల్పు చేసేందుకు, రైలు వంతెనకు ఉత్తరంగా రోడ్డు వంతెన వేసేందుకు తయారైన పథకాలను పురపాలక సంఘం ఆమోదించింది. ఈ సందర్భంలో రైల్వేశాఖకు రు 35200 కూడా చెల్లించింది.

1959-60 బడ్జెట్‌లో పురపాలక సంఘం పాఠశాలలకోసం రు 2 లక్షల 60 వేలు కేటాయించింది. పట్టణంలో ప్రస్తుతం 46 పాఠశాలలు ఉన్నాయి. వీటిలో మొత్తం 9459 మంది పిల్లలు నమోదుకుంటున్నారు. ఈ పిల్లలలో బాలురకన్నా బాలికలే ఎక్కువమంది ఉన్నారు. 28 పాఠశాలలకు సొంతభవనాలు లేవు. ప్రస్తుతం ఒక భవనం తయారైంది. మరో తొమ్మిదిభవనాల నిర్మాణానికి రు 70 వేలు కేటాయించడం జరిగింది.

విద్యుచ్ఛక్తి వాడకంపై 1956 ఏప్రిల్ నుంచి 1958 జూలైవరకు విధించిన పన్ను వసూలును నిరోధిస్తూ హైకోర్టు జారీచేసిన ఉత్తరువు వసూలించి, పురపాలక సంఘం యూనిట్‌కు 6 పైసలు చొప్పున విద్యుచ్ఛక్తి బిల్లుపై మొత్తం రు 8 లక్షలు మురా ఇచ్చింది. పట్టణంలో పన్నుగమైన మంచినీరు పరఫరా పథకాన్ని అమలు జరపడానికి కర్యోద్యుక్తమైన యావత్తూ భరించాలని పురపాలక సంఘం నిశ్చయించింది. ఈ పథకానికయ్యే ధనాన్ని పురపాలక సంఘానికి ప్రభుత్వం అప్పుగాఇచ్చింది కృష్ణ లంకలో మొదటి దశగొట్టపు బావులు, త్రవ్వించడానికి పురపాలక సంఘం రు 4 లక్షల 18 వేలు మంజూరు చేసింది.

అగాదీర్ భూకంపం

(1 వ పేజీ తరువాయి)

ఈ సంఘం కోరింది.

వచ్చే మంగళవారంనాడు కౌన్సిల్, ఈ నివేదికను చర్చకు తీసుకున్నప్పుడు, సంపూర్ణ అధ్యక్షత నిషేధానికి అనుగుణమైన ఒక విధానాన్ని గురించి కృషి చేయవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ, డాక్టర్ డి. నాథ్ పోర్ ఈ నివేదికకు ఒక పరిష్కారం ప్రతిపాదిస్తారు.

ఆల్జీరియా ఈశాన్యప్రాంతంలో మధ్యధరాకోస్తాపట్టణ మయిన భూమి స్వల్పంగా కంపించింది. నష్టం సంభవించినట్లు ఇంతవరకు ఎలాంటి వార్తలు రాలేదు.

న్యూగినీ సమీపంలో మానమ్ దీవిలో భూకంపం

మార్స్‌బీ నాకాశీమం (న్యూగినీ), మార్చి 5:

న్యూగినీ ఈశాన్య కోస్తాకు సమీపంలోని మానమ్ దీవిలో భూకంప ప్రళయం జరుగుతున్నట్లు ఇక్కడికి అందిన వార్తలనుబట్టి తెలియవచ్చింది.

ఒక వారంరోజుల క్రిందట, మానమ్‌లోని అగ్నిపర్వతం పెద్ద పెద్ద బూడిద మేఘాలను వదిలటం ప్రారంభించినట్లు కొంత లావాగూడా ప్రవహించినట్లు ఈ వార్తలవల్ల వెల్లడి అయింది.

భారత కాంగ్రెస్ సంఘ సహాయం

న్యూఢిల్లీ, మార్చి 5: అగాదీర్ భూకంపబాధితుల సహాయార్థం అఖిల భారత కాంగ్రెస్ సంఘం మొదటకోసం కొన్ని ఉన్నివస్త్రాలు పంపుతున్నట్లు అఖిలభారత కాంగ్రెసు కార్యాలయం నేడు ప్రకటించింది.

వివాహం

హైదరాబాదు, 6: శ్రీ పాతూరి నిమ్మలరావు, అమ కుమార్తె చి॥ బాలా లక్ష్మిని, శ్రీ కొణతంచి వెంకటేశ్వరరావు రెండవ కుమారుడు శ్రీ విశ్వేశ్వరరావుకు ఇచ్చి నేటి ఉదయం వాంపల్లిలో వైభవోపేతంగా వివాహం జరిపారు.

వివాహమహోత్సవానికి పలువురు ప్రముఖులు విచ్చేశారు.

* * *

శ్రీ ఎం. ఎ. వెంకటరమణయ్య నాయుడు, అమ వారు కమ కుమార్తె చి॥ సౌ॥ సౌందర్యను, శ్రీ టి. హెచ్. గంగప్ప కుమారుడు శ్రీ టి. జి. కృష్ణమూర్తికి ఇచ్చి, నేటి ఉదయం శ్రీమతి హైదరీకల్ లో వివాహమహోత్సవం జరిపారు.

శ్రీ నాయుడు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ అధ్యక్షులుగా పని చేసి, పదవీ విరమణం చేశారు.

ప్రసూతి కేంద్ర ప్రారంభోత్సవం

విజయవాడ, ఫిబ్రవరి 28: రైల్వే ఉద్యోగుల సౌకర్యార్థం ప్రసూతి శిశు సంరక్షణ కేంద్రాన్ని నిన్న సాయంకాలం రైల్వే సూపరింటెండెంటు శ్రీ పి. కె. మాథ్యూ ప్రారంభించారు. ఈ భవనాన్ని రు 70 వేల ఖర్చుతో నిర్మించారు.

ఈ పథకం డిప్యూటీ రైల్వే ప్రధాన వైద్యాధికారి డాక్టర్ పి. ఎ. మీనన్ అధ్యక్షతన జరిగింది. డివిజనల్ ఇంజనీరు శ్రీ శ్రీనివాసరావు స్వాగతం చెప్పారు.

అతి తక్కువ వ్యయంతో భవనాన్ని నిర్మించినందుకు ఇంజనీరింగు శాఖను శ్రీ మాథ్యూ అభినందించారు.

(స్వ. వి.)



పనికి తగిన టైరు అతి క్లిష్టమైన పనినికూడా
తక్కువ ఖర్చుతో నెరవేర్చగలదు

రోడ్‌స్టర్
కఠినమైన రోడ్లకు
మంచి టైరు

హైవే
మంచి రోడ్లకు
తగిన మంచి టైరు

డన్‌లప్ టైరు

DGCJ-78

పెరీరావారి
షీమార్
కుటుంబానికంతా
ఉపయోగపడు దగ్గని నివారిణి
అన్ని పావులోనూ దొరకును
5276



మిక్కీమౌసూ మిత్రులూ ★ వాల్‌డిస్నీ



హైదరాబాదు, ఎలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నం. రాజమండ్రి, బెజవాడ, గుంటూరు, నెల్లూరు, కడప, చిత్తూరు, బెంగుళూరు, మద్రాసు పీలుపు ననుసరించి రాక.

మీ జబ్బులకు కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి

1. హైదరాబాదు: ప్రతి నెల 9 (సా॥ 8-0—7-80) తాజ్ మహాల్ హోటల్ కింగ్ కోఠీరోడ్ ఫోన్: 5691.

2. ఏలూరు: ప్రతి నెల 10 వ తేదీ (శు॥ 9-00 నుండి మ॥ 1 గం॥ వరకు) శరవంత్ మహాల్ లాడ్జి ఫోన్ 91-A.

3. శ్రీకాకుళం: ప్రతి నెల 11 వ తే॥ (శు॥ 9-00 నుండి మ॥ 1-00 వరకు. ఉడిపి రెస్టారెంటు బస్సు స్టాండు దగ్గర.

4. విశాఖపట్టణం: ప్రతి నెల 11 (మ॥ 8-00 నుండి సా॥ 6-30 వరకు హోటల్ కోటి, డాబా గార్డన్స్, ఫోన్: 498.

5. రాజమండ్రి: ప్రతి నెల 12 (ఉ॥ 7-30 నుండి సా॥ 4-00 వరకు) శాంతి విలాస్ ఫోన్: 22-A.

6. బెజవాడ: ప్రతి నెల 13 వ తేదీ (ఉ॥ 7-30 నుండి మ॥ 8 గం॥ల వరకు) కెల్ కంపోటల్ మునుసి బిల్డింగ్స్. గాంధీ నగర్. ఫోన్: 286.

7. గుంటూరు: ప్రతి నెల 13 (సా॥ 4-0 నుండి 7-30) వరకు ఉడిపి శ్రీకృష్ణ భవన్ సేవన్ రోడ్. ఫోన్: 181

8. నెల్లూరు: ప్రతి నెల 14 వ తేదీ (ఉ॥ 7-30—మ॥ 1-00) హోటల్ అజంతా. ట్రంక్ రోడ్ ఫోన్: 100

9. కడప: ప్రతి నెల 14 తేదీ (సా॥ 5-0 నుండి 7-30 వరకు) 15 వ తేదీ ఉ॥ 7-30 నుండి మ॥ 12 గం॥ల వరకు ట్రావెలర్స్ బంగళా, రైల్వే స్టేషన్ రోడ్. ఫోన్: 72.

10 చిత్తూరు: ప్రతి నెల 15-వ తేదీ (సా॥ 4 నుండి 6-30 వరకు) సిరియం టల్ లాడ్జ్, బోర్డింగ్ & లాడ్జింగ్. ఐస్ స్టాండు ఎదుట.

11. బెంగుళూరు: ప్రతి నెల 16-వ తేదీ (ఉ॥ 7-30-12-0; 27 తేదీ (సా॥ 3—7-30) 28 వ తేదీ (ఉ॥ 7-30—12-30) మద్రాసు ఉడిలాండ్స్ హోటల్. కెం. కే, బంగళా టాంక్ రోడ్, ఫోన్ 2161.

12. మద్రాసు: ప్రతి నెల 28 తేదీ (సా॥ 6 నుండి 7-30) 29 తేదీ (ఉ॥ 7-30 నుండి 12-30; సా॥ 4-7-30) ఉడిలాండ్ హోటల్ ఎగ్మోర్ హై యట్స్ రోడ్ పైలు ఫోన్ 86461

కళేలు తిప్పుకోండుట, విగ్ విపరీతంగా పట్టిగుడుట. కండ్ల వ్యాధులకు వీరి విలువైన వైద్యసలహా పొందుటకు పై పేర్కొన్న సమయంలోపుడు మాత్రమే కలుసుకోండి. గుండెజబ్బు, పక్షవాతం, ఆజీర్ణవ్యాధులు, శ్వేతకుష్ఠు, వరమూ బహిష్టు, బోదకాలు, దగ్గు, ఉబ్బసం, మూర్ఛ, అకాలవృద్ధి, వాతరోగము, రక్తదోషాలు.

Navratna Kalpa Pharmacy
Jllunour City (Inoia)

తాలూకా స్థాయిని రెవెన్యూ శాఖలో సంస్కరణలు

శాసనసభలో సభ్యుల సూచన

హైదరాబాదు, మార్చి 6: రెవెన్యూ బోర్డును లేదా రెవెన్యూ సెక్రటేరియట్‌ను రద్దు చేయాలని, రెవెన్యూ శాఖలో వికేంద్రీకరణ పద్ధతులను ప్రవేశపెట్టాలని, గ్రామీణులకు పట్టాపుస్తకాలు పంపిణీ చేయాలని, గంజాయి సారం పర్యంగా (గ్రామాధికారుల విధానం) పద్ధతిని మార్చుచేసి, శిస్తువసూలు అధికారాలు పంచాయతీలకు అప్పగించాలని, మైనర్ ఇరిగేషనులకు ప్రత్యేకంగా ఇంజనీర్లు వుండాలని నేడు శాసనసభలో రెవన్యూ, జిల్లాపరిపాలన సంబంధించిన బడ్జెట్టు పద్దులపై జరిగిన చర్చలో పాల్గొన్న సభ్యులు సూచించారు.

అధికోత్పత్తికి, నిరుద్యోగ నివారణకు, ప్రభుత్వం రాబడి పెంచడానికి గాను త్వరగా భూసంస్కరణలు అమలుజరపాలని, బంజరు పంపిణీని వేగంగా పూర్తిచేయాలని, అంచెల వారీగా వ్యవసాయపు రాబడిపన్ను విధించాలనిగూడా కొందరు సభ్యులు కోరారు.

ఈ సూచనలు చేసినవారిలో కాంగ్రెస్, కమ్యూనిస్టు, స్వతంత్ర పార్టీల సభ్యులు. స్వతంత్ర సభ్యులు కూడా వున్నారు.

పరిపాలనా సౌలభ్యం, ప్రభుత్వ వ్యయంలో పొదుపు దృష్ట్యా రెవెన్యూ బోర్డు లేదా రెవెన్యూ సెక్రటేరియట్‌ను రద్దుచేయాలని స్వతంత్ర సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారు కాంగ్రెసు సభ్యుడు శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డిగారు సూచించారు.

తెలంగాణాలో వతనదారీ, పటేల్, పట్వారీ పద్ధతులను రద్దు చేసి నిష్పక్షపాతాలకు 7 లక్షల రూ. అదా కావలదని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ కె. రామచంద్ర రెడ్డి చెప్పారు. భూములమీద రకాల పన్నులు విధించడం కంటె అంచెలవారీగా వ్యవసాయపు రాబడి పన్ను విధించడం మంచిదని శ్రీ రా. నర్సారెడ్డిగారితో పాటు మరొక కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావుగారు సూచించారు.

రాష్ట్రంలో జిల్లా పరిషత్తులు, పంచాయతీ సమితుల ద్వారా పరిపాలన వికేంద్రీకరణ జరిపిన దానికి అనుభవాలు కొన్ని వెలువడినవి. కనుక కూడా పంచాయతీలలో రెవిన్యూ శాఖలో కూడా పంచాయతీలు జరగాలని శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు వాదించారు. ప్రభుత్వ యంత్రాంగంలో ప్రజాస్వామిక వికేంద్రీకరణ అనేదానిలో వాస్తవికం చేయాలంటే అధికారాలను దత్తం చేయడంతోనే, అధికారుల విభజన అత్యవసరంగా జరగాలన్నారు. ఉపముఖ్యమంత్రి శ్రీ కె. విరంగారెడ్డిగారు ప్రతిపాదించిన రెవిన్యూ, జిల్లా పరిషత్తులకు చెందిన బడ్జెట్టు పద్దులపై చర్చలో పాల్గొన్న సభ్యులు చెప్పిన సూచనల వివరాలు ఇవి:

శ్రీ మునుస్వామి (కాంగ్రెసు)—బంజరు పంపిణీ త్వరగా జరగడానికి గాను ఇందును సంబంధించిన చట్టాలు జరగాలి. గాజులకు బాధితులకు యిచ్చిన భూములకు పటాలు ఎందుగాను చేయాలి.

శ్రీ టి. లక్ష్మీనారాయణరెడ్డి (కాంగ్రెసు) (గ్రామసంబంధ పన్నులు రద్దు చేయాలి. శిస్తుల వసూలు బాధ్యతా పంచాయతీలకు అప్పగించాలి రెవెన్యూబోర్డు రెవెన్యూ సెక్రటరియట్ అనేవి రెండూ అవసరం. ఒకటి రద్దు కావాలి. శ్రీ కోడా వీరయ్య (కమ్యూనిస్టు) భూపంపిణీ పనులలో కొనసాగాలని తొలగించరాదు. బంజరు త్వరగా పంచాలి.

శ్రీ సి. పి. తిమ్మారెడ్డి (కాంగ్రెసు) రైతులు చెల్లించే శిస్తులకు విధిగా రసీదులు యిచ్చే పద్ధతి కలగాలి. అన్నివిధాలతో పట్టాపాసు పుస్తకాల పద్ధతి ప్రవేశపెట్టాలి.

శ్రీ నంబూరి (శ్రీనివాసరావు) (కాంగ్రెసు) కొల్లేగు పాంతంలో 40 వేల ఎకరాల బంజరు భూములున్నాయి పేదలకు తలా రెండు ఎకరాలు చొప్పున వీటిని త్వరగా పంచిపెట్టాలి.

జిల్లాకలక్టర్ల ఆఫీసులు

శ్రీ పి. చొక్కారావు (కమ్యూనిస్టు) ప్రణాళికలు ప్రజలు ఏమాత్రం కోరినవి కావు. పనులు, భూమ్యాములు తుద్దతును ప్రభుత్వం పొందడానికి ప్రయత్నిస్తున్న ఫలితమిది.

శ్రీ కృష్ణమాచారి (ప్రజా) జిల్లాలలో రెవెన్యూపాలన సరిగా లేదు. జిల్లా కలక్టర్ల ఆఫీసులలో నిర్లక్ష్యత ఏమయ్యాలలో వుండాలనే నియంత్రణ లేదు. కలెక్టరు కిలుసుకోవాలని దూర ప్రాంతాలనుంచి వచ్చే వారికి డీనివల్ల యిబ్బందిగా వుంది. గ్రామాధికారులు నమోదు చేసే కమతాలలో గుర్తు నియోగం హెచ్చుగా వుంది. పొలం మీతాలిక సర్టిఫికెట్లు గ్రామాధికారులు నుంచి తీసుకోవాలి. శ్రీ యం. పోతరాజు (కాంగ్రెసు) విశాఖపట్టణం జిల్లాలో బంజరు పంపిణీ సరిగా జరగడం లేదు. పలుకుబడి వారి ప్రయత్నాల ఫలితమిది.

శ్రీ జి. అనంతరెడ్డి (కమ్యూనిస్టు) మన వారి ఇరిగేషను పట్టాలు (శ్రీ గ్రామీణ విశ్వవిద్యాలయం—రాజేంద్రనగర్ లో ఉద్దేశించిన గ్రామీణ విశ్వవిద్యాలయాన్ని త్రిశతిక ప్రణాళికా రంభంలో ప్రారంభిస్తాం.

అంతకుముందు జరిగిన చర్చలో పాల్గొన్న పలువురు కింది సూచనలు చేశారు:

శ్రీ ఎ. ఎల్. నరసింహారెడ్డి (కమ్యూనిస్టు) తెలంగాణాలో ఇప్పటికే చట్టాన్ని అమలుపరచి శిస్తు అదాయం 12 కోట్లలోనూ నూటికి 15 వంతులు తెలంగాణ పంచాయతీలకు రావాలి. కాని రాష్ట్రం మొత్తానికి రెండున్నరకోట్లు కేటాయించారు. ఇది చాలదు పెంచాలి. సస్యక్షేత్రపథకాలలో తెలంగాణాకు ప్రాధాన్యమివ్వాలి.

శ్రీ టి. నిరంజనరావు (కాంగ్రెసు) పరిశ్రమలు ఆవిష్కరణలు పులుసు పెంచడానికి ప్రాధాన్యమివ్వాలి. డబ్బులేక పోతే ప్రజలనుంచి నిధులు వికేంద్రీకరిస్తే మన్నుగా దానం మీద ఇవ్వడం ప్రాజెక్టు నిర్మించాలి.

శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం (స్వతంత్ర) రాష్ట్రానికి ఆర్థికపరమైన సమస్యలు బడ్జెట్టు దృష్ట్యా కనుపిస్తున్నవి. ఇక అందరికీ పంత్రీ పీలిలించే ప్రయత్నాలు జరగాలి.

శ్రీ ఎన్. వి. జగన్నాథం (కాంగ్రెసు) మహిళా పంచాయతీ బోర్డులు వలె హరిజన పంచాయతీ విభాగం విడిగా పని చేయాలి.

శ్రీ ఎస్. వ్యాపారావు (కమ్యూనిస్టు) ఉత్పత్తి పెరగితే పనులు పెరుగుతాయి. ఖంటాగు. కాని మన రాష్ట్రంలో పంటలు నష్టపోయింది. ఇందుకు విరుద్ధం నిపిస్తున్నది.

శ్రీ నరసోజారావు (కాంగ్రెసు) ఆంధ్ర-తెలంగాణాలమధ్య భావసమైక్యతను పెంపొందించాలి

శ్రీ వెంకట శేషశాస్త్రి (వామపక్షం) ప్రజలకు పనికి విద్య బోధించాలి. విద్యావిధానంలో తీవ్రమైన మార్పులు ప్రవేశపెట్టాలి.

శ్రీ వంకటసుబ్బయ్య (కాంగ్రెసు) ప్రతిరంగంలోను అభివృద్ధి ప్రణాళికలు అమలు జరగడం కుదిరినదని: ఇది ఆర్థికంగా వున్న అభివృద్ధిని చూపుతున్నది.

శ్రీ అతోగ్ రహమాన్ (స్వతంత్ర) ప్రజల జీవన ప్రమాణం పెరగడం లేదు. నిత్యజీవితావసర వస్తువులమీద అమ్మకం పన్ను విధించడం అన్యాయం ఇక కాంగ్రెసు పాలనలో అయితే. ఈ రకం పాలనం ప్రజలకు అవసరం లేదు

శ్రీ రామచంద్ర రెడ్డి (కాంగ్రెసు) ఉత్పత్తి పెరగడానికి ఇరిగేషను పనులు పూర్తి చేయాలి. ఆహార విధానం నిలకడగా నిల్వలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. భూపంపకాలలో పంగతి ఎత్తకపోవడం కొనసాగుతోంది.

శ్రీ సుబ్బారెడ్డి (కాంగ్రెసు) (గ్రామాలలో పశువైద్యశాలలు హెచ్చుగా నెలకొల్పాలి.

శ్రీ పి. శ్రీరామమూర్తి (స్వతంత్ర) పశుపోషకులు సౌకర్యం పరిగా ఖర్చు కాకుండేలా.

శ్రీ పరీపుడిన్ (కాంగ్రెసు) గ్రామాల్లో పశిరగ జరిగిన మూడు పంచవర్షాలలో జరిగిన ఆర్థికాభివృద్ధి అనుమానం.

శ్రీ ఎం. వి. శాస్త్రి (స్వతంత్ర) ప్రణాళికల పథకం గ్రామీణాంగ గుడ్డిదైనది. అది జారీచేసే అదేశాల ఫలితంగా రాష్ట్రాలకు బడ్జెట్లలో కేటాయింపులు మైనాయి. కొత్తగా ఏర్పాటు చేసిన నాలుగు పంచాయతీ పోర్టు ప్రయోజనాలు పాధించడానికి పనికిరాగలవని గాని ప్రజలకు ఏమీ లేదు.

శ్రీ టి. విరభద్రరావు (కాంగ్రెసు) పనిశ్రేయం ఆవిష్కరణలు పులుసు పెంచడానికి ప్రాధాన్యమివ్వాలి. డబ్బులేక పోతే ప్రజలనుంచి నిధులు వికేంద్రీకరిస్తే గాని దానం మీద ఇవ్వడం ప్రాజెక్టు నిర్మించాలి.

శ్రీ సుబ్బారెడ్డి (కాంగ్రెసు) (గ్రామాలలో పశువైద్యశాలలు హెచ్చుగా నెలకొల్పాలి.

శ్రీ పి. శ్రీరామమూర్తి (స్వతంత్ర) పశుపోషకులు సౌకర్యం పరిగా ఖర్చు కాకుండేలా.

శ్రీ పరీపుడిన్ (కాంగ్రెసు) గ్రామాల్లో పశిరగ జరిగిన మూడు పంచవర్షాలలో జరిగిన ఆర్థికాభివృద్ధి అనుమానం.

శ్రీ ఎం. వి. శాస్త్రి (స్వతంత్ర) ప్రణాళికల పథకం గ్రామీణాంగ గుడ్డిదైనది. అది జారీచేసే అదేశాల ఫలితంగా రాష్ట్రాలకు బడ్జెట్లలో కేటాయింపులు మైనాయి. కొత్తగా ఏర్పాటు చేసిన నాలుగు పంచాయతీ పోర్టు ప్రయోజనాలు పాధించడానికి పనికిరాగలవని గాని ప్రజలకు ఏమీ లేదు.

శ్రీ టి. విరభద్రరావు (కాంగ్రెసు) పనిశ్రేయం ఆవిష్కరణలు పులుసు పెంచడానికి ప్రాధాన్యమివ్వాలి. డబ్బులేక పోతే ప్రజలనుంచి నిధులు వికేంద్రీకరిస్తే గాని దానం మీద ఇవ్వడం ప్రాజెక్టు నిర్మించాలి.

శ్రీ సుబ్బారెడ్డి (కాంగ్రెసు) (గ్రామాలలో పశువైద్యశాలలు హెచ్చుగా నెలకొల్పాలి.

శ్రీ పి. శ్రీరామమూర్తి (స్వతంత్ర) పశుపోషకులు సౌకర్యం పరిగా ఖర్చు కాకుండేలా.

శ్రీ పరీపుడిన్ (కాంగ్రెసు) గ్రామాల్లో పశిరగ జరిగిన మూడు పంచవర్షాలలో జరిగిన ఆర్థికాభివృద్ధి అనుమానం.

శ్రీ ఎం. వి. శాస్త్రి (స్వతంత్ర) ప్రణాళికల పథకం గ్రామీణాంగ గుడ్డిదైనది. అది జారీచేసే అదేశాల ఫలితంగా రాష్ట్రాలకు బడ్జెట్లలో కేటాయింపులు మైనాయి. కొత్తగా ఏర్పాటు చేసిన నాలుగు పంచాయతీ పోర్టు ప్రయోజనాలు పాధించడానికి పనికిరాగలవని గాని ప్రజలకు ఏమీ లేదు.

నామర్థ్యాన్ని బట్టే ఉద్యోగుల ప్రమోషన్

ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 6: ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య విద్యాశాఖ పరిషత్తులో శ్రీ బి. కృష్ణారెడ్డి వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ప్రభుత్వోద్యోగులను ప్రమోట్ చేయటంలో (పై ఉద్యోగానికు చేయటంలో) అనుసరిస్తున్న ప్రమాణాలను వివరించారు.

ముఖ్యమంత్రి ఇలాఅన్నారు: "సెలెక్షన్ గ్రేడ్ ఉద్యోగాలకు ప్రమోట్ చేయటంలో ఆయా ఉద్యోగుల తెలివితేటలను, సామర్థ్యాన్ని ప్రాతిపదికలుగా గణించడం జరుగుతోంది. ఇది రెండూ సమానంగా ఉన్న సందర్భాలలో సీనియారిటీని పరిశీలించటం అవుతోంది. మిగతా అన్ని ప్రమోషనులకు సీనియారిటీని బట్టే జరుగుతున్నాయి. అయితే కొన్ని సందర్భాలలో అధిక సామర్థ్యం, తెలివితేటలు గూడ సందర్భానుసారం ప్రత్యేక ప్రమోషనులు ఇవ్వడం కూడా కద్దు. ఈ ప్రత్యేక ప్రమోషనులకు గాను ఆయా ఉద్యోగులకు నిర్దిష్ట యోగ్యతలు కూడా వుండాలి."

"సెలెక్షన్ ఉద్యోగాలకు ఆయా ఉద్యోగులను ప్రమోట్ చేయడానికి, వారి క్యారెక్టర్ రోలు ఉన్నతాధికారులు వ్రాసిన గమనార్హాలు ప్రాతిపదికగా వారి వారి తెలివితేటలు సామర్థ్యాన్ని నిరీక్షించటం అవుతోంది. 'తెలివితేటలు'కు కూడ్చి సీనియారిటీలో నిర్దిష్టమైన ఎమీ లేదు. ఆయా ఉద్యోగుల తెలివితేటలను పరిశీలించేవారు. వారిని పైఉద్యోగాలకు పనికి అధికారులుగా ఉంటున్నారు."

శ్రీ రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ, సర్వీసు కమీషనుతో సమిష్టి లేకుండా చాలా కొద్ది ఉద్యోగాలకే భర్తీ చేయడం జరుగుతోందనీ; ఇవి అంతా ముఖ్యమైనవి కావు పాలనటమో, అర్హులు జీతాలు వచ్చేవి కావటమో, తాత్కాలికమైనవి కావటమో, చెదురుగా ఉన్నవో, లేక హంగామికమైనవో అయ్యి ఉంటున్నాయనీ, ఈ ఉద్యోగాలకు కమీషనుద్వారా పోటీ ఏర్పాటు చేయించటం అవసరమనీ తెల్పారు.

ఉద్యోగులపై ఆరోపణలు

ఈ సమస్యకు ముఖ్యమంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి, శ్రీ పి. వి. రనుగు ప్రశ్నకు సమాధానమిస్తూ, విశాఖపట్టణం జిల్లా అనకాపల్లి తాలూకాలో పల్లపూరు, ఆనందపురం గ్రామోద్యోగులపై అవినీతి ఆరోపణలుగల సంఘటనలు 1958 డిసెంబరు 11-వ తేదీన జిల్లాకలెక్టరు కార్యాలయంలో దాఖలు అయ్యాయని చెప్పారు. ఈవిరభాగ్యులపై అనకాపల్లి తహశీల్దారు విచారణ జరిపారనీ, కాని ఆరోపణలు ఋజువు కానందువల్ల గ్రామోద్యోగులపై ఏ చర్యలు తీసుకోలేదనీ వివరించారు.

ఎగువ సీలేరు

విద్యామంత్రి శ్రీ ఎస్. బి. పట్టాభిరామారావు పట్టణ కార్మిక మంత్రి తిరుపతి శ్రీ కె. వంకయ్య ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఎగువ సీలేరు ప్రాజెక్టు మొదటిదశ నిర్మాణం పనులలో ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా ప్రభుత్వాల మధ్య ఒప్పందం కుదిరినవి తెల్పారు. ఈ ఒప్పందం నకలును మంత్రి పరిశీలనముగు ఉంచారు.

ఆరోగ్య, వ్యవసాయశాఖలమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శ్రీ రామకృష్ణయ్య వేసిన ప్రశ్నకు సమాధానం చెబుతూ, ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పటినుంచి జైళ్ళలో పరిస్థితులు బాగుపడ్డాయన్నారు. తెలంగాణా ప్రాంతంలోని ఖైదీలకు హైదరాబాదు జైళ్ళ సంబంధపనులను రద్దు చేసి, ఆంధ్రప్రాంతంలోని ఖైదీలకు ఆంధ్రాను జైళ్ళు, సంస్థానాధిపతుల రెండవ పంపుటాన్ని అమలు పరించి ఆహారపదార్థాలు సరఫరాచేయటం అవుతోందనీ చెప్పారు. ఖైదీలు తింటికిగింజలతో పాటు బంగాళాదుంపలు సరఫరాచేయటం లేదనీ, కాని వారికి పంపిణీ యయ్యేటట్లు పాటు వీటిని కూడా పంపుతున్నామనీ తెల్పారు. జైళ్ళలో రేడియోలు, దూరదర్శనాలు ఏర్పాటుచేయబడాయనీ, ప్రతి రోజు ఖైదీలుచేయవలసిన పనులు పూర్తి అయింతరువాతా అదివారాలలోను, పెలవురోజులలోను వారికి రేడియో కార్యక్రమాలను వినిపిస్తున్నారనీ, చెప్పారు. "సినీమా పత్రిక" "ఆంధ్రపత్రిక," "ఆంధ్రప్రభ" "డక్కన్ హెరాల్డ్" మొదలైన పత్రికలను కూడా ఖైదీలకు అందుబాటులో ఉంచుతున్నట్లు మంత్రి వివరించారు.

తుతుక్రమం ఆలస్యమైతే?

SEENU & CO., 28, K THANDAVARAYA GRAMANI STREET, MADRAS-21

జెనీత్

జ్యూ డైదులు భారతదేశములోకెల్ల ఉత్తమమైనవి!



శివరాత్రికి శ్రీశైలం ఆదాయం

హైదరాబాద్, మార్చి 6: శివరాత్రి పండుగ సందర్భమున ఫిబ్రవరి 22 నుండి 27 వరకు అయిదురోజుల్లో శ్రీక్షేత్రమైన మల్లికార్జున స్వామివారి దేవస్థానమునకు గ 81,0"1-82 రూపాయల వరకు అదాయం వచ్చింది. ఇందులో దేవస్థానం బస్సులవలన 50 వేలు, దర్శనాలవలన 25 వేలు, హుండీలవలన 10 వేలు వసూలైంది.

రోజువారీగా పంచవారికి దొర్నాల నుంచి శ్రీశైలమునకు 50 బస్సులు నడిపినందున ఉత్సవకాలంలో 66 శాతం రూపాయలు పెరిగాయి. హైదరాబాద్, విజయవాడ నుండి నంద్యాల నుండి వసూళ్ళను కలుపుకుంటే మొత్తము షుమారుగా పాతిక వరకు అవుతుంది.

అనంతపురంలో 56 హత్యలు, 86 దొమ్మీలు

హైదరాబాద్ మార్చి 2: అనంతపురంజిల్లాలో 1958-59లో 56 హత్యలు 86 దొమ్మీలు జరిగినట్లు ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య ఇవాళ శాసనసభలో చెప్పారు.

1959-60 మొదటి ఆరు నెలల్లో 26 హత్యలు, 69 దొమ్మీలు జరిగినట్లు తేలినదన్నారు.

నేనిలో ఎన్నింటికి రాజకీయ కారణాలున్నాయో తెలియదనీ దొమ్మీలకు మాత్రము చాలా భాగము చిల్లర తగాదాలు కారణంగా వుందనీ ముఖ్యమంత్రి తెలిపారు పేర్కొన్నారు.



మీ పాపాయిని హాయిగా మరియు సౌఖ్యముగా ఉండేలా ఉంచుకోండి. కడుపులోని అస్వస్థతలు పోగొట్టుటలో సహాయపడుటకు ఆమెకు నిప్ గ్రైప్ వాటర్ యివ్వండి. నిప్ గ్రైప్ వాటర్ పిల్లలకు వెంటనే సౌఖ్యము కలిగిస్తుంది. నిప్ కడుపులోని నొప్పులను, వాయురోగమును మరియు అమ్లమును బాగా నయముచేస్తుంది. ఆహారమును జీర్ణము చేయుటలో కూడ అద్భుతముగా పనిచేస్తుంది!

Nip Gripe Water is manufactured in India by Atul Drug House under agreement with Nip Chemicals, Milano, Italy.

ఉత్తమమైన నిప్ గ్రైప్ వాటర్ కావాలని పేరు చెప్పి అడగండి

అతుల్ డ్రగ్ హౌస్
బర్డ్, బొంబాయి 18

ADHAV TEL EVEREST

డెట్ భారత దేశపు వింతైన శుభ్రపరచు సహకారి. ఇది ఉప్పునీటిలోను, మంచినీటిలోను సబ్బుకంటె అతి వేగముగా పనిచేయును. తక్షణమే మాలిన్యమును కొట్టివేయును. అపరిమితమైన నురుగునిచ్చును. ఎలాంటి మరకలేకుండా చేయును.

డెట్—మీ తెల్లగుడ్డలకు అత్యద్భుతమైన తెల్లదనమును, రంగు బట్టలకు ప్రకాశమునిచ్చి శుభ్రపరచును. ఇది ప్రత్యేకముగా మీ అభిమాన, అతి సున్నితమైన వస్త్రములకు చాల శ్రేష్ఠమైనది.

"డెట్—ఉపయోగించినచో ప్రత్యేకముగా తెల్లదనము నిచ్చు ఏయితరపదార్థములను వాడనక్కరలేదు. మీ కనులను మిరుమిట్లు గొలుపు తెలుపు మీ బట్టలకు లభించును.

ఆహా!
ఎంత చక్కని తెలుపు!

డెట్—సర్వ వస్త్ర ప్రయోజనకారి

డెట్ మిత్రతమైన తెల్ల నీట ప్రవహము మీ మాయి నిట్టాడు, నైలాన్, రేయాన్, పులన్ బట్టలను శుభ్రపరచి పరిలపరచును.

డెట్—అతి శ్రేష్ఠముగా, అతి వేగముగా శుభ్రపరచును. డెట్‌తో ఉతికిన బట్టలు ధరించుట మీకెల్లప్పుడూ సంతోషము నిచ్చును. అది మీ గర్వకారణము.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి

BHILPI 978 TEL

శ్రీ సీతారాం యాత్రా స్పెషల్ సర్వీస్

సంపూర్ణ తూర్పు ఉత్తర పశ్చిమదేశ యాత్ర

తూర్పుదక్షిణం: 7500 మైళ్లు!! 75 రోజులు!!! 65 క్షేత్రములు!!!!

20-4-60 తేదీన రెండు రైలుపెట్టెలతో జగన్నాథం, కాశి, బదరి, కాశ్మీర్, పంచద్వారకలతో, పంచజ్యోతిర్లింగములతో 65 క్షేత్రములు దర్శనీయములు. బదరీ - కాశ్మీర్ - రామసేతు బస్సువారిలు, రెండు పూటల బ్రాహ్మణ భోజనంతో పూర్తి టిక్కెట్టు 1 కి రూ. 400 లు. కొద్ది సీట్లు మాత్రమే గలవు.

వివరములకు: రె యస్. చౌదరి, బి. ఏ., బిడువతి, చిత్తూరు జిల్లా

అందరికీ ఒక్కటే....

COSMICA
TALCUM POWDER

కాస్మికా
టాల్‌కమ్ పౌడరు

కుటుంబానికంతకూ మంచిదైన కాస్మికా టాల్‌కమ్ పౌడరు మీకు ఎల్లప్పుడూ వాడండి. అతి కోమలమైన చర్మానికికూడా ఎంతో ప్రయోజనమైనది. 'కాస్మికా' స్వచ్ఛతను ప్రకాశవంతంగా చేస్తుంది. అందానికి కాక ఉద్యోగకాలపు స్వచ్ఛతను పాడుకాకుండా అలా ఉంచుతుంది.

కాస్మికా కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ బొంబాయి-1.

ఆంధ్రరాష్ట్రానికు డిస్ట్రిబ్యూటర్లు: M/s. స్వతంత్ర ఏజెన్సీస్, విజయవాడ-2.

8 సైజులలో లభించును.
పెద్దది
చిన్నది
ఆకర్షక వాసనలలో
డస్టింగ్ పౌడర్ & పింక్

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at The Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras-1. Editor: Sambhu Prasad. Phone: Madras 2544 & 21747 Hyderabad: 57 03.